


దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 104 | ది.27-6-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఏం.ఎల్. సి. ఉప ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**అమరావతి,జూన్ 26 (వార్తాప్రభ) :** ఏపీలోని ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. అభ్యర్థులు జులై 2 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. జులై 3న నామినేషన్లు పరిశీలిస్తారు. జులై 5 నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు. కూటమికే 2 స్థానాలు దక్కే ఛాన్సుంది. వై.సి.పి.పోటీ చేస్తే జులై 12న ఉ.9 నుంచి సా.4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఆ తర్వాత ఓట్ల లెక్కింపు చేపడతారు.

## లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నిక

(ఇస్కా రాజేష్ బాబు)



**న్యూఢిల్లీ,జూన్ 26 (వార్తాప్రభ) :** 18వ లోక్‌సభ స్పీకర్‌గా బీజేపీ ఎంపీ ఓం బిర్లా ఎన్నికయ్యారు. ఆయన ఈ పదవి చేపట్టడం వరుసగా ఇది రెండోసారి కావడం విశేషం. బుధవారం జరిగిన ఎన్నిక ప్రక్రియలో ఇండియా కూటమి అభ్యర్థిపై ఆయన విజయం సాధించారు. స్పీకర్ పదవికి ఎన్నిక జరగడం 48ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. సభాపతి పదవిపై అధికార, విపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. బుధవారం లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. సభాపతిగా ఓం బిర్లా పేరును ప్రతిపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని రాజ్‌నాథ్ సింగ్‌తో పలువురు ఎన్డీయే ఎంపీలు బలపరిచారు. అటు ఇండియా కూటమి తరపున కె.సురేశ్ పేరును శివసేన (యూబీటీ) ఎంపీ అరవింద్ సావంత్ తీర్మానం తీసుకొచ్చారు. దీన్ని పలువురు విపక్ష ఎంపీలు బలపర్చారు. అనంతరం మూజువాణీ విధానంలో ఓటింగ్ చేపట్టారు. ఇందులో ఓం బిర్లా విజేతగా నిలిచినట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రకటించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ , కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వెంట రాగా ఓం బిర్లా సభాపతి పీఠంపై ఆసీనులయ్యారు. ఆయనకు మోదీ, రాహుల్ సహా లోక్‌సభ సభ్యులు అభినందనలు తెలియజేశారు. స్పీకర్ పదవిని వరుసగా రెండుసార్లు చేపట్టిన ఐదో వ్యక్తి ఓం బిర్లా. ఆయనకంటే ముందు ఎం.ఎ.అయ్యంగార్, జి.ఎస్.ధిల్లాన్, బలరాం ఝాఖడ్, జి.ఎం.సి.బాలయోగి వరసగా రెండు విడతలు ఈ పదవికి ఎన్నికయ్యారు. వీరిలో బలరాం ఝాఖడ్ ఒక్కరే పదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేశారు. 61 ఏళ్ల ఓం బిర్లా రాజస్థాన్‌లోని కోటా నుంచి మూడోసార్లు ఎంపీగా గెలిచారు. 2014లో ఎన్నికైన ఆయన లోక్‌సభలో 86శాతం హాజరును నమోదు చేసుకున్నారు. 671 ప్రశ్నలడిగారు. 2019లో గెలిచాక అనూహ్యంగా స్పీకర్ అయ్యారు.

## సింపుల్ గవర్నమెంట్.. ఎఫెక్టివ్ గవర్నెన్స్ నా విధానం

### రాష్ట్రంలో పేదరిక నిర్మూళనకు కుప్పం నుండే శ్రీకారం : సీఎం చంద్రబాబు నాయుడు

- అధికారులు ఫిజికల్...వర్చ్యువల్ పని విధానాలకు సిద్దపడాలి
- కుప్పం అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి
- కుప్పంలో రౌడీయిజం, హిసం, గంజాయి, అక్రమాలు కనిపించకూడదు
- రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తేవేయండి
- రానున్న రోజుల్లో కుప్పంలో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**కుప్పం,జూన్ 26 (వార్తాప్రభ) :** పేదరిక నిర్మూళనకు కుప్పం నియోజకవర్గం నుండే శ్రీకారం చుట్టబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం కోసం వేసే తొలి అడుగు కుప్పం నుంచే మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. పేదరికం లేని గ్రామం...పేదరికం లేని మండలం... పేదరికం లేని నియోజకవర్గంగా ముందు కుప్పాన్ని తయారు చేస్తాం అన్నారు. దీని కోసం ఒక ప్రణాళికతో అధికారులు పనిచేయాలన్నారు. సింపుల్ గవర్నమెంట్.. .ఎఫెక్టివ్ గవర్నెన్స్ తన విధామని అధికారులకు తెలియజేశారు. గత అడ్మినిస్ట్రేషన్ కు...ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉంబోతుంది అని సిఎం అన్నారు. అధికారులు ఫిజికల్...వర్చ్యువల్ పని విధానాలకు సిద్దపడాలి అని అన్నారు. బలవంతపు జనసమీకరణతో పెద్ద పెద్దమీటింగ్ లు, భారీ కాన్వాయ్ లతో సైరన్ల మోతతో హంగామాలు తమ ప్రభుత్వంలో ఉండవని చెప్పారు. సాయంత్రం 6 గంటల తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు కూడా ఇప్పటికే చెప్పాను అన్నారు. అధికారుల కూడా ఫాస్ట్ గా రియాక్ట్ అవ్వాలి...ఎఫెక్టివ్ గా కార్యక్రమాలు ఉండాలి అని సిఎం సూచించారు. కుప్పం అతిధి గృహంలో చిత్తూరు జిల్లా, నియోజకవర్గ అధికారులతో బుధవారం సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కుప్పం సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తన ప్రాధాన్యం, ఆలోచనలు, నిర్ణయాలకు అనుగుణంగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. సమీక్షంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో కనిపించకూడదు. రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తి వేయండి...రౌడీయిజం చేసేవారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. గత 5 ఏళ్లు అధికారులు మనసు చంపుకుని పనిచేశారు. వైసీపీ నేతల పైశాచిక ఆనందానికి కొందరు అధికారులు సహకరించారు. నా సొంత నియోజకవర్గానికి నేను రాలేని, మాట్లాడలేని పరిస్థితిని గత ఐదేళ్లలో కల్పించారు. నా పైనా హత్యాయత్నం కేసు పెట్టారు. 2019 వరకు నాపై ఒక్క కేసు కూడా లేదు...కానీ గత 5 ఏళ్లలో అక్రమ కేసులు అనేకం పెట్టారు. ప్రభుత్వ వ్యవస్థలు నాశనం అవ్వడంపై నేను చాలా బాధపడ్డాను. కుప్పంలో మళ్లీ ప్రశాంతమైన వాతావరణం రావాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ప్రణాళికలు సిద్దం చేయండి...మార్పు కనిపించాలి**

"నియోజకవర్గంలో కొన్ని సమస్యలు సవాళ్లు విసురుతున్నాయి. తాగునీటి సమస్యను పరిష్కరించాలి. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా ఇంటింటికీ తాగునీరివ్వడంతో పాటు, హంద్రీనీవా కాల్వ పనులు పూర్తికి ప్రణాళిక సిద్ధం చేయండి. వ్యవసాయంలో మెరుగైన విధానాలు తీసుకురావాలి. డైరీ, మిల్క్, సిల్క్, హనీ ఉత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. కుప్పానికి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు తెస్తాం. ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా కుప్పాన్ని ఎడ్యుకేషన్ హబ్ చేస్తాం అని అన్నారు. యువతలో నైపుణ్యాన్ని లెక్కించేందుకు, అవకాశాలు కల్పించేందుకు, వారిలో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక ప్రాణాలిక అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సబ్సిడీలు అందించడం పై దృష్టి పెట్టాలని అధికారులకు సిఎం సూచించారు. ప్రతి డిపార్ట్మెంట్ నుంచి పక్కా ప్రణాళికతో రావాలని.....నెలల వ్యవధిలోనే కుప్పంలో మార్పు చూపించాలి అని అధికారులకు, సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.

## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో మిగిల్చింది రూ.7 కోట్లు మాత్రమే

- అయిదు నెలల జీతాలకు మాత్రమే సరిపోతాయి
- 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092 కోట్లు నిధి ఉంటే... ఇప్పుడు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది?
- కార్పొరేషన్ నిధులు ఎటు మళ్లించారు?
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలపై సమీక్షలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ విస్మయం



**విజయవాడ, జూన్ 26 (వార్తాప్రభ) :** 2020-21 ఆర్థిక సంవత్సరంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో రూ.2092.65 కోట్ల నిధులు ఉంటే ప్రస్తుతం కేవలం రూ.7 కోట్లు మాత్రమే మిగిల్చారా అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యు.ఎస్., పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ విస్తుపోయారు. బుధవారంనాడు మంగళగిరిలోని నివాసంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలు, కార్పొరేషన్ కు ఉన్న నిధులు, రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ పాలన సమయంలో కార్పొరేషన్ నిధులు మళ్లింపు అంశంపై చర్చించారు. 2020-21లో రూ.728.35 కోట్లు మాత్రమే ఈ కార్పొరేషన్ వినియోగించింది. 2021-22లో రూ.508 కోట్లు ఖర్చు చేశారు. ఆ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ.1066.36 కోట్లు ఖాతాలో ఉన్నాయి. అయితే 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయ్యేనాటి కార్పొరేషన్ ఖాతాలో రూ.3 కోట్లు మాత్రమే ఉన్నాయని రికార్డుల్లో నమోదు అయింది. దీనిపై వివరణ ఇవ్వాలని, నిధులు ఎటు వెళ్ళాయి, ఏం చేశారో సవివరంగా పేర్కొనాలని ఉప ముఖ్యమంత్రివర్యులు అధికారులను ఆదేశించారు. ఆ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.70 కోట్లు నిధులు మంజూరు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు నిధులు అందించింది. రూ.46 కోట్లు ఖర్చు చేసింది. 2023-24లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు, వాటిపై వచ్చిన వడ్డీతో రూ.239 కోట్లు నిధులు సమకూరాయి. ఖర్చు రూ.209 కోట్లు మేర చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికీ మిగిలినవి రూ.7.04 కోట్లు మాత్రమే.

**స్వచ్ఛాంధ్ర నిధులనూ వదల్లేదు..** స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు సక్రమంగా వినియోగమయితేనే ఈ సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలు అందుకోగలమని ఉపముఖ్యమంత్రివర్యులు స్పష్టం చేశారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సదుద్దేశంతో, ప్రజారోగ్యం కోసం స్వచ్ఛ భారత్ మిషన్ తీసుకువచ్చారని అందులో భాగంగానే స్వచ్ఛాంధ్ర ఏర్పాటైందని తెలిపారు. కేంద్రం ఇచ్చిన నిధులను నెలల తరబడి బ్యాంకు ఖాతాల్లో ఉంచడం, ఆ నిధుల ద్వారా వడ్డీ కూడా లభిస్తున్నా వినియోగించకుండా- ఆపైన ఇతర అవసరాలకు మళ్లించడం అనేది గత ప్రభుత్వ పాలకులు చేసిన ఓ దురదృష్టకర ప్రక్రియ అని పవన్ కళ్యాణ్ తెలిపారు. అందుకు 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయ్యేనాటికి కార్పొరేషన్ ఖాతాలో కేవలం రూ.3 కోట్లు మిగల్చడమే ఉదాహరణ అన్నారు. దీన్నిబట్టే వైసీపీ పాలకులు నిధుల మళ్లింపు ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లక్ష్యాలను గాలికొదిలేసి, వ్యవస్థలను నిర్వీర్యం చేసేశారని పవన్ కళ్యాణ్ చెప్పారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092 కోట్లు నిధి ఉంటే... ఇప్పుడు జీతాలకు సరిపడా నిధులు మాత్రమే ఖాతాలో ఉండే పరిస్థితి ఎందుకు వచ్చింది? అని అధికారులను ప్రశ్నించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లో నిధుల మళ్లింపుపై మరింత లోతుగా సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. నిధులు ఎటు మళ్లించారో, ఎవరి ఆదేశాలతో ఆ పని చేశారో కూడా తెలియచేయాలని, గత అయిదేళ్లలో ఈ సంస్థ చేపట్టిన కార్యక్రమాలను సమగ్రంగా చర్చిద్దామని అధికారులకు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్.డి.,గంధం చంద్రుడు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఏ చిన్న ఇబ్బంది కలగకూడదు

- ఆషాడ బోనాల జాతర ఏర్పాట్ల పై అధికారులతో మంత్రి సురేఖ సమీక్ష



**హైదరాబాద్, జూన్ 26 (వార్తాప్రభ) :** బోనాల పండుగ సందర్భంగా అమ్మవార్ల దర్శనార్థం వచ్చే భక్తులకు ఏ చిన్న అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరిస్తూ పకడ్బందీ చర్యలు చేపట్టాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ప్రభుత్వ నిర్దేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ, ఆషాఢ మాస బోనాలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆషాడ బోనాల జాతర నిర్వహణ ఏర్పాట్ల పై బేగంపేట హరిత ప్లాజాలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ రావు, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్ రెడ్డి, డిజిపి రవి గుప్తా, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంత రావు, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ లు రామకృష్ణారావు, పలు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, ఆలయాల కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతను ఆదుకుంటాం... ఉత్పత్తులు పెంచి, అమ్మకాలు పెంచుదాం - శైలజా రామయ్యర్







సత్కారం కూడా చేస్తూ వచ్చారు. ఊహించని విధంగా శైలజా రామయ్యర్ ను అప్పటి ప్రభుత్వం బదిలీ చేసింది. టెస్కో హ్యాండ్లూమ్ గోల్కొండ హస్తకళల అభివృద్ధి సంస్థలో పనిచేస్తున్న వారంతా ఒక్కసారిగా దిగాలు పడిపోయారు. సంస్థలను తీర్చిదిద్ది, మంచి గుర్తింపు తీసుకొచ్చిన తరుణంలో 2022లో బదిలీ షాక్ ఇచ్చింది. ఆ తర్వాత వచ్చిన ఐఏఎస్ అధికారులకు ఈ సంస్థల మీద సరైన అవగాహన లేక పోవడంతో తిరోగమనంలో పడిపోయాయి. ఒక ఎం.డి. అయితే ఆ సంస్థల్లో సుమారు 12 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తొలగించారు. తొలగించిన వారిలో ముఖ్యంగా జూనియర్ టెక్నికల్ అధికారులు, డిజైనర్లు ఉన్నారు. మీరు లేకపోతే ఉత్పత్తులు జరగవు. సహకార సంఘాలలో ఉత్పత్తులను, జాతీయ అంతర్జాతీయంగా ఉన్న చేతివృత్తుల కళాకారుల ఉత్పత్తులను కొనుగోలు చేయకూడదని ఆంక్షలు పెట్టారు. షో రూమ్లలో అమ్మకాలు తగ్గిపోయాయి. ఉద్యోగుల జీతాలను తగ్గించారు. దీంతో తీసేసిన ఉద్యోగులు రోడ్డున పడ్డారు. జీతాలు తగ్గిన ఉద్యోగులు కుటుంబాలను పోషించుకోవడం కష్టమయ్యింది. టెస్కో హ్యాండ్లూమ్ గోల్కొండ హస్తకళల అభివృద్ధి సంస్థ ఉద్యోగులు మంచి రోజుల కోసం ఎదురు చూడసాగారు. తెలంగాణలో కొత్తగా వచ్చిన ప్రభుత్వానికి ఉద్యోగులంతా తమ కష్టాలను, బాధలను చెప్పుకోగా ఆ సంస్థలను మళ్లీ పునర్జీవం చేయాలన్న నిర్ణయంతో బదిలీపై వెళ్లిపోయిన శైలజా రామయ్యర్ ను మళ్లీ ప్రిన్సిపల్ సెక్రటరీగా, ఎండిగా టెస్కో, హ్యాండ్లూమ్, గోల్కొండ సంస్థలకు నియమించింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఉద్యోగుల కళ్ళల్లో ఆనందభాష్పాలు, తమకు మళ్లీ మంచి రోజులు వచ్చాయని షో రూమ్ లలో అమ్మకాలు పెరుగుతాయని, సంవత్సరమంతా పనులు ఉంటాయని చేనేత కార్మికులు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంచిపెట్టారు. శైలజా రామయ్యర్ గారు బాధ్యతలు తీసుకున్నప్పుడు వందలాదిమంది తమ ఆనందాన్ని సంతోషాన్ని పంచుకుని ఆమెను ఘనంగా సత్కరించుకున్నారు. ఉన్నత పదవిలో ఉన్న ఒక అధికారిని బదిలీపై వెళ్లినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్న ఉద్యోగులు చేనేత కార్మికులు ఇప్పుడు అదే అధికారిని మళ్లీ తమ సంస్థలో బాధ్యతలు తీసుకోవడానికి వచ్చినప్పుడు ఆనంద భాష్పాలతో స్వాగతం పలగడం నిజంగా అరుదైన ఘట్టం. తనకు జరిగిన సత్కారానికి శైలజా రామయ్యర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల సహాయ సహకారాలతో మనందరం కష్టపడి పని చేద్దాం. సంస్థలను బలోపేతం చేద్దాం. ఉత్పత్తులను పెంచి, అమ్మకాలు పెంచుదాం. ఉద్యోగులందరికి న్యాయం జరుగుతుంది. అధైర్య పడవద్దు అని అన్నారు. "అంతకంటే ఇంకేం కావాలి"!!!

**హైదరాబాద్,జూన్ 26 (వార్తాప్రభ) :** ఒక ప్రభుత్వం ఉన్నతాధికారి బదిలీపై వెళుతుంటే, ఆ శాఖలో ఉన్న ఉద్యోగులు కంటతడి పెట్టి ఘనంగా వీడ్కోలు పలకడం చాలా అరుదు. రెండు సంవత్సరాల తర్వాత అదే శాఖకు మళ్లీ అదే ఉన్నతాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తే అందులో ఉన్న ఉద్యోగులు అత్యంత ఘనంగా స్వాగతం పలకడానికి కార్యాలయాన్ని సుందరంగా అలంకరించి, స్వాగత బ్యానర్లు ఏర్పాటు చేసి, టపాసులు పేల్చి, స్వీట్లు పంచడం చాలా అరుదైన సంఘటన.

**ఈ అరుదైన సంఘటన హైదరాబాదులోని టెస్కో..** చేనేత గోల్కొండ హస్తకళ భవనం ఉద్యోగులంతా ఒక పండగల ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎండిగా సీనియర్ ఐ.ఏ.ఎస్.అధికారి శైలజా రామయ్యర్ బాధ్యతలు చేపట్టడానికి వచ్చినప్పుడు జరిగిన అరుదైన సంఘటన. వివరాల్లోకెళితే.... 2014లో శైలజా రామయ్యర్ ఈ మూడు శాఖలకు ఎండిగా బాధ్యతలు చేపట్టారు. శైలజ రామయ్యర్ ఒక ఐఏఎస్ అధికారినిగా ప్రభుత్వ పథకాలను కచ్చితంగా అమలుపరచడం, ఉద్యోగుల పట్ల శ్రద్ధ తీసుకోవడం, పని చేయించుకోవడమే ఆమె ఉద్యోగ ధర్మం. శైలజా రామయ్యర్ బాధ్యతలు తీసుకున్నప్పుడు టెస్కో పరిధిలో చేనేత సహకార సంఘాల్లో వస్త్ర నిల్వలు బాగా పేరుకుపోయాయి. చేనేత కార్మికులకు పనులు లేవు. పవర్లూమ్ లు పనిచేయడం లేదు. మేడం గారు అన్ని అవగాహన చేసుకున్నారు. టెస్కో షోరూంలో అమ్మకాలపై దృష్టి పెట్టారు. చేనేత కార్మికులకు పనులు కల్పించారు. పవర్లూమ్ చప్పుడు మొదలయ్యాయి. కొత్త కొత్త డిజైన్లకు శ్రీకారం చుట్టారు. సిబ్బంది జీతాలు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. సంవత్సరం లోపలనే టెస్కో గోల్కొండ హస్తకళల అభివృద్ధి షోరూంలలో అమ్మకాలు పెరిగాయి. అందరికీ పనులు దొరికాయి. సిబ్బంది జీతాలు పెంచారు. తెలంగాణ వారసత్వ సంపదను వెలికి తీశారు. అంతరించిపోతున్న గొల్లభామ, పీతాంబరి, ఇక్రు, ఇక్కత్ మొదలగు చేతివృత్తుల ఉత్పత్తుల అమ్మకాలు అనూహ్యంగా పెరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. పవర్ లూమ్ కార్మికులకు సంవత్సరం అంతా పనులు కల్పించే విధంగా ప్రభుత్వంతో సంప్రదించి బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకలు పేరుతో ప్రతి సంవత్సరం ఉచితంగా పంపిణీ చేసే బృహత్ కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. హస్తకళల కార్మికుల్లో ప్రతిభను గుర్తించి ప్రతి సంవత్సరం వారి కి ప్రోత్సాహంగా నగదుతో పాటు

## పవన్ కల్యాణ్ నిజంగానే తుఫాన్.. దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించారు : ఎంపీ బాలశౌరి

- ఎన్నికల బరిలో నిలిచిన ప్రతి అభ్యర్థిని పవన్ కల్యాణ్ గెలుపించుకోవడం రికార్డు : ఎంపీ బాలశౌరి
- పవన్ కల్యాణ్ చొరవతోనే పార్లమెంట్‌లో నాకు మాట్లాడే అవకాశం వచ్చింది : ఎంపీ బాలశౌరి
- లోక్ సభ స్పీకర్‌కు అభినందనలు చెప్తూ పవన్‌ను ఆకాశానికి ఎత్తిన ఎంపీ బాలశౌరి



**మచిలీపట్నం, జూన్ 26 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్‌పై ఆ పార్టీ మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి పొగడ్తలతో ముంచేశారు. లోక్ సభ ఎంపీగా ప్రమాణం చేసిన తర్వాత ఈ రోజు జరిగిన సభలో ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ.. తొలుత స్పీకర్‌గా ఎన్నికైన ఓం బిర్లాకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడిచిన ఎన్నికల్లో జనసేనాని పవన్ కల్యాణ్ చేసి పోరాటం, పోటీ చేసిన ప్రతి స్థానంలో ఏ విధంగా గెలిచారు అన్న అంశాలను ఒక్కొక్కటిగా ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం, ప్రజల ఆకాంక్షలు, ఆశయాలు నెరవేర్చడానికి ఎన్డీయే కూటామి ఏర్పాటుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీసుకున్న నిర్ణయాలు, ఆయన చేసిన త్యాగం గురించి సభలో ప్రస్తావించారు.

**పవన్ నిజంగానే తుఫాన్ ఎందుకంటే..** దేశంలో ఎన్డీయే కూటమి గెలుపొందిన తర్వాత తొలిసారి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మోదీ పవన్‌ను ఆకాశానికి ఎత్తేశారు. పవన్ అంటే కేవలం పవన్ కాదని.. పవన్ అంటే ఆంధీ(తుపాన్) అని ప్రశంశించారు. ఇక ప్రధాని మోదీ మాట్లాడిన వ్యాఖ్యలను ప్రస్తావించిన ఎంపీ బాలశౌరి.. పవన్ నిజంగానే ఏపీ రాజకీయాల్లో తుఫాన్ సృష్టించారని, ప్రత్యర్థులను మట్టికరిపించారని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. భారతదేశంలో మరే పార్టీ సాధించని ఘన విజయం తన పార్టీ జనసేన సాధించిందని ఎంపీ పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజలు ఉన్న మన దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత.. ఎన్నికల్లో పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 ఎంపీ స్థానాల్లో గెలిచి 100 శాతం స్ట్రెయిక్ రేట్ సాధించిన పార్టీ జనసేన మాత్రమే అని.. ఇలాంటి ఘనత సాధించడం దేశ చరిత్రలోనే ప్రధమం అని ఎంపీ బాలశౌరి స్పష్టం చేశారు. ఇక ఎంపీ బాలశౌరి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గురించి లోక్‌సభలో మాట్లాడిన వీడియో చెక్కర్లుకొడుతోంది. పవన్ అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో ఈ వీడియోను విపరీతంగా వైరల్ చేస్తున్నారు. లోక్‌సభలో ఓ పార్టీ అధ్యక్షుడి గురించి ఇంత గొప్పగా చెప్పిన ఎంపీని తాము ఎప్పుడూ చూడలేదని కామెంట్లు పెడుతుండటం విశేషం.

# సెక్రటేరియట్ ముట్టడికి ప్రయత్నించిన మహిళా మోర్చా నేతలు

■ మహిళా నేతలను అడ్డుకొని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**దుండిగల్ జూన్ 26 (వార్తాప్రభ)** : మహిళలపై చిన్నారులపై రోజురోజుకు పెరుగుతున్న అత్యాచారాలు అఘాయిత్యాలు జరుగుతున్న నేపథ్యంలో బుధవారం దుండిగల్ ప్రాంతం నుండి బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు నడికట్ల రోజా తోటి మహిళా నేతలు కార్యకర్తలతో కలిసి సెక్రటేరియట్ ముట్టడికి యత్నించారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అఘాయిత్యాలను కట్టడి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆందోళన చేశారు. సెక్రటేరియట్ సౌత్ గేట్ వద్ద నిరసనలు చేశారు బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి సెక్రటేరియట్ లోపటికి వెళ్లేందుకు ప్రయత్నించిన మహిళా మోర్చా నేతలను పోలీసులు అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు.

# జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ డిసిపి ఆకస్మిక తనిఖీ



**జగద్గిరిగుట్ట జోన్ 26 (వార్తాప్రభ)** : జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ను బుధవారం బాలానగర్ డిసిపి కే. సురేష్ కుమార్ ఆకస్మికంగా వచ్చి తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్లో ఫైల్ అయిన కేసు వివరాలు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఏసిపి, సీఐ కాంతి కుమార్ ఎస్సైలు తనతో కలియ తిరుగుతూ పరిసర ప్రాంతాలను చూపించారు.

# బీసీల సమస్యలను తీర్చడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధం

■ జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి



**హైదరాబాద్: జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి కలిశారు. తెలంగాణలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. బీసీలకు న్యాయం జరిగేలా తప్పకుండా చేస్తానని పొన్నం ప్రభాకర్ మాట ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోబీసీల బతుకుల్లో మార్పు తప్పకుండా వస్తుందని బలంగా నమ్ముతున్నాము. బీసీ కులగణన చేయాల్సిన ఆవశ్యకత , బీసీ కులాల కార్పొరేషన్లు ,ప్రత్యేకమైన పథకాలు గురించి జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి వివరించారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పారదర్శకంగా బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభాకర్ హామీ ఇచ్చారు. బీసీలకు మంచి జరిగేలా చిత్తశుద్ధితో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీసీ కులగణనకు సంబంధించిన అంశాలను కూడా వివరించడం జరిగింది. కాంగ్రెస్‌తోనే బీసీలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని ప్రజలంతా నమ్ముతున్నారని తెలిపాము. ఆయన కూడా సానుకూలంగా స్పందించారు. మహేంద్ర బాబు సురేష్, మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరంలో పాల్గొన్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది..

**వేములవాడ, జూన్26 (వార్తా ప్రభ ప్రతినిధి)** వేములవాడ కోర్ట్ బార్ అసోసియేషన్ హాల్లో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులకు, న్యాయవాద కుటుంబాలకు, కోర్టు సిబ్బందికి ఉచితంగా గుండె స్కానింగ్ (టూడీ ఈకో) బీపీ, షుగర్, ఈసీజీ టెస్టులను ఉచితంగా నిర్వహించారు. మొదటగా వైద్యులు బిపి, షుగర్ టెస్టులు నిర్వహించిన అనంతరం అవసరమగు వారికి మిగతా పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఉచిత పరీక్షలను దాదాపు 100 మంది వినియోగించుకున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించిన ఫార్చ్యూన్ హాస్పిటల్ యాజమాన్యానికి అధ్యక్షులు గుడిసె సదానందం కృతజ్ఞతలు తెలిపారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ వెంచర్లు

■ పట్టించుకోని మునిసిపల్ అధికారులు ■ అధికారుల అండదండలే దీనికి కారణమా?

■ కోట్లల్లో సొమ్ము చేసుకుంటున్న రియాల్టర్లు








**తొర్రూర్ జూన్ 26 (వార్తా ప్రభ)**స్థానిక పట్టణ కేంద్రంలో రోజురోజుకు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న అక్రమ వెంచర్లు, దీనిపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ అధికారులు. తొర్రూరు పట్టణ కేంద్రంలో గత కొద్ది రోజుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా లేఅవుట్లు చేసి సామాన్యులకు ప్లాట్లను అమ్మకాలు చేసి కోట్లాది రూపాయల సొమ్మును కూడా పెట్టుకుంటున్న రియాల్టర్లు, ఇంత జరుగుతున్న మునిసిపల్ అధికారులు మాత్రం, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చర్చనీ అంశంగా మారింది. తొర్రూర్ నుండి అన్నారం వైపు వెళ్లే రహదారిలో నితిన్ ఫౌండేషన్ భవన్ వెనుక భాగంలో విద్యానగర్ కాలనీలో, సుమారు మూడు నుండి నాలుగు ఎకరాల విస్తీర్ణంలో అక్రమ వెంచర్ నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం హాస్యాస్పదంగా మారింది. రియాల్టర్లు మాత్రం, ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ, అధికారుల అండదండలతో, అమాయక ప్రజలను మోసం చేయడం ఆనవాయితీగా మారిపోయింది. వెంచర్లో ప్లాట్ల అమ్మకాలు లక్షలాది రూపాయల ఖరీదు పెట్టి అమాయకులను ప్లాట్ల కొనుగోలు చేయించి, బై నెంబర్లతో రిజిస్ట్రేషన్లు చేయించడంతో, ఆ ప్లాట్ లలో ఇల్లు కట్టుకోవడానికి మున్సిపల్ లో అనుమతులు కూడా రాకపోవడం గత కొంతకాలంగా జరుగుతుందని విశ్వసనీయ సమాచారం. ఈ అక్రమ వెంచర్లలో ప్రభుత్వ నిబంధనల విరుద్ధంగా అమ్మ కాలు కొనుగోలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు మాత్రం చీమకుట్టనట్టు వ్యవహరించడం గమనర్హం. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ వెంచర్లు పై విచారణ చేపట్టి, ఈ వెంచర్లకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ:జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని పొద్దుటూరు వలిగొండ గ్రామాలలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి మంజూరైన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల ప్రజలు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు అంతేకాకుండా 24 గంటలు వైద్యులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజలు గమనించి మెరుగైన వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు,జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి,వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ,ఎంపీటీసీలు కుందారపు యశోద కొమురయ్య,పల్లెర్ల భాగ్యమ్మ రాజు,కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,కంకల కిష్టయ్య నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, గరిసే రవి,బత్తిని లింగయ్య,బద్దం సంజీవరెడ్డి, బత్తిని సహదేవ్,గంగాపురం సతీష్,కాసుల వెంకన్న, పబ్బు సురేందర్,పోలేపాక జానకిరాములు,మైసొల్ల యాదగిరి,బత్తిని సత్యనారాయణ,జిల్లా వైద్య అధికారులు,ప్రభుత్వ డాక్టర్లు సుమన్ కళ్యాణ్,డాక్టర్ స్వర్ణలత,డాక్టర్ జ్యోతి,వైద్య సిబ్బంది నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మన దేశం కోసమే మన దేహం వుంది

■ మాదకద్రవ్యాలు సేవించి దేహాన్ని పాడు చేసుకోవద్దు ■ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం,అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వరకు. ర్యాలీ నిర్వహణ చెపట్టారు. పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, బాల బాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, దివ్యాంగులు తోచేపట్టిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో డ్రగ్ దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నందు ఏర్పాటుచేసిన సభలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా అతిపెద్ద జిల్లా అని, ఇంత పెద్ద సంఖ్యలో దివ్యాంగులు, వయోవృద్ధులు, యువత ఇంత ఎండలో ర్యాలీలో పాల్గొనడం స్ఫూర్తి కలిగించిందని తెలిపారు. యువత దివ్యాంగులను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తరుణంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలో సభ్యులుగా చేరి, డ్రగ్స్ సోల్జర్స్ గా మారాలని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పట్టణాలు, మండలాల్లోని పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు వారం రోజుల పాటు విస్తృత స్థాయి లో అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన దేహం ఉన్నది మన దేశం కోసమని మాదకద్రవ్యాలు సేవించి దేహాన్ని పాడు చేసుకోవద్దని కోరారు.అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు రవాణా అరికట్టడంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అగ్రస్థానంలో ఉందని తెలిపారు.ఎవరైనా మాదకద్రవ్యాలు అక్రమ రవాణా లేదా సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ర్యాలీని విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, ఎక్సైజ్ సూపరిండెంట్ జానయ్య,జిల్లా సంక్షేమ అధికారి విజేత, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ స్వామి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, జిల్లా అధికారులు,పోలీస్ సిబ్బంది, దివ్యాంగులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా మైనార్టీ నాయకుని పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ:జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ గత మూడు రోజుల నుండి అనారోగ్యంతో శ్రీ రేణుక దేవి హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా బుధవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అబ్దుల్ రావుఫ్ ఆరోగ్య పరిస్థితులను డాక్టర్ రాఘవేందర్ గౌడ్ ను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకునే విధంగా వైద్యం అందించాలని డాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్,జెడ్పిటిసి వాకిడి పద్మ అనంతరెడ్డి,వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ,మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వెంటే ఉంటాం.

■ రాష్ట్ర బిఆర్ పార్టీ విద్యార్థి నాయకులు యశ్వంత్.



**కూకట్ పల్లి, జూన్ 26(వార్తాప్రభ):**ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల యోగక్షేమాలే బీఆర్ఎస్ ఎజెండా అని, ఇలాంటి సమయంలో ఓపిక పట్టాలని అన్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లేకపోవడం వల్ల విద్యుత్తు, తాగు నీటి సరఫరా వంటి అనేక అంశాల్లో నష్టం జరుగుతున్నదనే అంశాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని,పార్టీలోని అన్నిస్థాయిల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా నేతలకు కేసీఆర్ సూచించారని అన్నారు.తాము ఎట్టిపరిస్థితుల్లో పార్టీ మారే సమస్యేలేదని,పార్టీ మారేవాళ్లమే అయితే కేసీఆర్ వెంటనే ఉంటానని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,జూన్ 26 (వార్తాప్రభ):**గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సాయి ఐశ్వర్య కాలనీ లో గల శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ వారి దేవాలయం తృతీయ వార్షికోత్సవం కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాయి బాబా తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేణు గోపాల్,సహదేవ్,రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో తై బజార్ వేలంపాట కార్యక్రమం,



**జవహర్ నగర్,జూన్,26:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కమీషనర్ తాజ్ మోహన్ రెడ్డి అధ్యక్షతన తేది 26-6-2024 బుధవారం రోజునతైబజార్ వేలంపాట కార్యక్రమం మున్సిపల్ కార్యాలయం లోనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మరియుడిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, మరియు వేలం పాటలో పాల్గొన్న అభ్యర్థులు, సిహెచ్. మాధవరెడ్డి, ఎస్. బాలరాజు, కే. మణికంఠ చారి, వెంకటేష్, తదితరులు వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలంపాట మున్సిపల్ నామ్స్ ప్రకారం వేలం పాట పాడనందున పోయిన సంవత్సరం కంటే ఎక్కువ పాడనందున ఇట్టి తై బజార్ వేలం పాట మేయర్ మరియు కమీషనర్ అదేశం మేరకు వాయిద వేయబడింది. ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్స్, అధికారులు, పాల్గొన్నారు. తదుపరి తేది అతి త్వరలో ప్రకటించడంజరుగుతుందని, మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి,తెలియజేశారు.

# డయేరియా వ్యాధి పై అవగాహన సదస్సు





**చేజర్ల జూన్ 26 (వార్తాప్రభ)** మడపల్లి గ్రామ సచివాలయం నందు 57 మందికి బీపీ షుగర్ మరియు చిరు వ్యాధులకు చేజర్ల పి. హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ మెహతాబ్ ద్వారా చికిత్సలు చేసి ఉచితంగా మందులు సరఫరా చేయడమైనది అని అదేవిధంగా ఈ గ్రామం నందు సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు డయేరియా వ్యాధి గురించి అవగాహన కల్పించడం జరిగింది ముఖ్యముగా 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు డయేరియా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వర్షాకాలం అయినందు వలన డయేరియా నివారణతో పాటు సీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడువాపు వంటి వ్యాధులపై అవగాహన కల్పించడం అయినది.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ చంద్రయ్య ఎమ్.ఎల్.హెచ్.పి మస్తానమ్మ ఆశా వర్కర్లు నిర్మల సుబ్బమ్మ మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## అమరావతి కోసం అతివలు కదిలిన వేళ!

"ఏపీ రాజధాని అమరావతి ప్రాధాన్యం ప్రజలు గుర్తించారు. గత పాలకులు దీనిని భ్రష్టు పట్టించే ప్రయత్నం చేసినా.. ప్రజలే కాపాడుకున్నారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. తాజాగా అమరావతి రాజధాని నిర్మాణం కోసం.. చిత్తూరు జిల్లాలోని డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు భారీ విరాళం చంద్రబాబు అందించారు. మొత్తం రూ.4.5 కోట్ల విరాళం అందజేశారు. కుప్పం బహిరంగ సభలో సంబంధిత చెక్కును మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళల ఉదారతను చంద్రబాబు అభినందించారు. అదే సభలో మెప్మా మున్సిపాలిటీ ప్రాజెక్టు తరఫున మరో రూ.కోటి విరాళంగా ఇచ్చారు.అమరావతి నిర్మాణం సాకారం కావడంలో అతివలదే కీలక పాత్ర ఉంది. చంద్రబాబు హయాంలో ఈ ప్రాజెక్టును చేపట్టినప్పుడు నిధుల కోసం అనేక మంది మహిళలు ఒంటి మీద ఉన్న బంగారాన్ని విరాళంగా ఇచ్చారు. మరికొందరు మహిళలు.. తమకు పసుపుకుంకాల కింద ఇచ్చిన ఆస్తిని కూడా అమ్మేసి ఆ సొమ్మును రాజధానికోసం ప్రత్యేకంగా తెరిచిన ఖాతాల్లో వేశారు. అమెరికా నుంచి ఆస్ట్రేలియాల నుంచి కూడా వచ్చిన మహిళలు.. అప్పట్లో రాజదాని కోసం.. తమ ఒక నెల వేతనాన్ని అందించిన విషయం గుర్తుండే ఉంటుంది.కేవలం విరాళం ఇవ్వడమే కాదు.. రాజధాని అమరావతిని గుర్తించకుండా.. మూడు రాజధానులు అంటూ.. వైసీపీ సర్కారు చేసిన మూడు ముక్కలాటపైనా అతివలే అలుపెరుగని పోరాటం చేశారు. రైతు కూలీలు, మహిళా రైతులు కూడా.. అమరావతి సాధన కోసం ఉద్యమించారు. రోజుల పాటు పాదయాత్ర చేశారు. పోలీసులతో లాఠీ దెబ్బలు తిన్నారు. బెజవాడ దుర్గమ్మకు మొక్కుకున్నారు. తిరుమల శ్రీవారికి దణ్ణాలు పెట్టుకున్నారు. ఆ నాడు అమరావతి కదుతున్నామంటే.. కదిలిన మహిళలే .. అమరావతిని కూలుస్తున్నామని ప్రకటించగానే.. ఉగ్ర రూపం దాల్చి వైసీపీని ఇంటికి పంపించారు.ఇక, ఇప్పుడు ఆ మహిళలే ఒక్కొక్క చేయి వేసి.. రాజధాని నిర్మాణానికి ముందుకు రావడం గమనార్హం. మొత్తంగా చూస్తే.. అమరావతి నిర్మాణం.. కల సాకారం వెనుక.. అతివల పాత్ర అనిర్వచనీయం అనడంలో సందేహం లేదు.

## మాదక ద్రవ్యాలతో యువత భవిష్యత్తు నాశనం

– ఇబ్రహీంపట్నం సీఐ ఎం.సత్యనారాయణ



**ఇబ్రహీంపట్నం, జూన్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి):–** యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఇబ్రహీంపట్నం సీఐ ఎం.సత్యనారాయణ సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక సెయింట్ జేవియర్ స్కూల్, శ్రీ చైతన్య టెక్నో స్కూల్, ఆక్స్ ఫర్డ్ స్కూల్ విద్యార్థులతో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. మాదకద్రవ్యాలు తీసుకున్నా, రవాణా చేస్తూ పట్టుబడినా జైలు పాలవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై బి.అనూష, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన టిడిపి నాయకులు





**అనుమసముద్రంపేట జూన్ 26 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులుగా భాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి సారిగా జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ని వారి నివాసం ఏ ఎస్ పేట మండల టిడిపి నేతలు కలిసి ప్రత్యేక అభినందనములు తెలియజేశారు ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఘనంగా సన్మానించి స్వీట్లు అందజేశారు కార్యకర్తలు నేతలు మిఠాయిలు పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట టిడిపిమండల అధ్యక్షులు అబ్బూరు రమేష్ నాయుడు మండల సీనియర్ నాయకులు నంది వివేకనందరెడ్డి, ఏలూరు మాల్యాద్రి నాయుడు, పులిమి సుధాకర్ రెడ్డి, పైడి శ్రీనివాసులు నాయుడు, పెదబ్బిపురం సర్పంచ్ అల్లంపాటి మాధవరెడ్డి, సిబివరం సర్పంచ్ మాదాల లక్ష్మీనరసయ్య, దామెర అనిల్, కైపు వెంకటరమణారెడ్డి, మాదాల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల పై ఎడాపెడా పోలీసు కేసులు సరికాదు

- నగర పోలీసులూ...... మానవీయ కోణంలో ఆలోచించండి
- విజయవాడ సిటీ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వడ్లాని మాధవరావు



**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆటో డ్రైవర్ల పై పోలీసులు ఎడా పెడా కేసులు పెట్టడం , జరిమానాలు విధించడం సరికాదని నగర పోలీసులు ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలని విజయవాడ సిటీ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వడ్లాని మాధవరావు అన్నారు. బుధవారం వన్ టౌన్ లోని శంకర్ కేఫ్ సెంటర్లోని మాధవరావు కార్యాలయంలో అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వడ్లాని మాధవరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పాసింజర్లను దింపే సమయంలో పోలీసులు ఆటోల ఫోటోలు తీసి చలానాలు కట్టాలని వేధించడం సరికాదని అన్నారు. కుటుంబ పోషణ నిమిత్తం ఆటో నడుపుతున్న ఆటో డ్రైవర్లను సరిగ్గా చూడాలని, వారికి వచ్చే అరకొర ఆదాయాన్ని చలానాల రూపంలో కట్టాలనడం సరికాదని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో దివంగత శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి మోహన రంగారావు చేతుల మీదుగా తన అసోసియేషన్ ప్రారంభం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తాము కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు మాధవరావు చెప్పారు. సమావేశంలో విజయవాడ సిటీ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సనకా వెంకటేశ్వరరావు, సెక్రటరీ మజ్జి మురళీకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు కలిసి పని చేద్దాం

- ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ 4వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వసంత
- వార్షికోత్సవం సందర్భంగా పేదలకు అన్నదానం చేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**ఇబ్రహీంపట్నం జూన్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):–** ప్రజాసేవకు జర్నలిస్టులు రాజకీయ నాయకులు కలిసి పనిచేయాలని కోరారు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్.ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ 4వ వార్షికోత్సవ వేడుకలను మీడియా సోదరులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేకులు కట్ చేసి, మీడియా సోదరులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మీడియా సోదరులు అంకితభావంతో పని చేస్తున్నారని వారి సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఎమ్మెల్యే వసంత.ప్రజాసేవ భాగంగా వార్షికోత్సవ సందర్భంగా పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీ యమని తెలిపారు.ఎమ్మెల్యేను ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా, టిడిపి నాయకులు జంపాల సీతారామయ్య, చిట్టిబాబు, నారాయణ, శివ, ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ హాఫీజ్ ఖాద్రీ, గౌరవ అధ్యక్షులు నాగేశ్వరావు, ఏవో భాష, కోశాధికారి రాంబాబు, ఉపాధ్యక్షుడు రవీంద్ర, జాయింట్ సెక్రెటరీలు క్రాంతి, సిరాజ్, గిరి కుమార్, శ్రీనివాస్, మురళి, డేవిడ్, ఆరిఫ్, వెంకటరావు, నాగరాజు, రహీం తదితర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి- మంత్రి కొల్లు రవీంద్ర!!!



**మచిలీపట్నం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చదువులో గొప్పగా రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విద్యార్థులకు ఉద్బోధించారు. బుధవారం ఉదయం ఆయన స్థానిక చిలకలపూడి పాండురంగ నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు విద్య సంబంధ కిట్లను ఉచితంగా అందించారు. 750 మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారం, బెల్ట్, నోట్ బుక్స్, నిఘంటువు, బ్యాగులను పంపిణీ చేశారు.అనంతరం ఆయన ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అధిక మొత్తంలో నిధులను వెచ్చిస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును తెచ్చిన తెలుగు వ్యక్తి మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల వంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. నాణ్యమైన విద్యను అందించటం ద్వారానే మంచి సమాజ నిర్మాణం సాధ్యమని, ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు.ఈ క్రమంలో మంత్రి విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటిస్తూ పాఠశాలకు ఉన్న అవసరాలను అడగ్గా, అదనపు తరగతి గదులు, బెంచీలు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల మరమ్మతులు, ఆడుకోవటానికి ఆట స్థలం కావాలని విద్యార్థులు తెలిపారు. అందుకు ఆయన స్పందిస్తూ త్వరలో వీటన్నిటిని సమకూరుస్తానని హామీ ఇచ్చారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతపై ఆరా తీసి అందుకు ఉపయోగిస్తున్న బియ్యం నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. కూరలు ఎలా ఉంటున్నాయి, మెనూ ప్రకారం గుడ్లను అందిస్తున్నది లేనిది ప్రత్యక్షంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బండి రామకృష్ణ, జిల్లా విద్య శాఖ అధికారిణి తాహెర సుల్తానా, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మోటమర్రి బాబా ప్రసాద్, ఎంఈఓ దుర్గాప్రసాద్, ప్రధానోపాధ్యాయులు యు వి కృష్ణమూర్తి, స్థానిక నాయకులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగం పై అవగాహన సదస్సు!!!

### ముఖ్యఅతిథిగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ రామకృష్ణయ్య!!!



**మచిలీపట్నం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రేవతి సెంటర్ నుండి కోనేరు సెంటర్ వరకు పోలీసులు ఎక్సైజ్ అధికారులు విద్యార్థులు నినాదాలు చేస్తూ డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలని కోరుతూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ జిల్లా విద్యాశాఖ అధికారిని తాహరా సుల్తానా పాల్గొన్నారు. డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు, యువత మేలుకో భవితను తీర్చిదిద్దుకో అని నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీగా సాగారు. నేటి సమాజంలో డ్రగ్స్ బారిన పడిన యువత తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటోందని, డ్రగ్స్ మహమ్మారి నుండి యువతను కాపాడే దిశగా ప్రతి ఒక్కరు నడుంబించాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ కు సంబంధించి ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే సామాజిక సేవగా పోలీసులకు అధికారులకు తెలియజేయడం ద్వారా సమాజాన్ని యువతను రక్షించిన వారవుతారని తెలిపారు. డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా పోరాడుతామని కాలేజీ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.



## మత్తు పదార్థాలతో భవిష్యత్తు అంధకారం




**రెడ్డిగూడెం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మత్తు పదార్థాలు సేవించించడం వలన భవిష్యత్తు అంధకారం అవుతుందని రెడ్డిగూడెం ఎస్సై గోవింద్ అన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. నవజీవన్ బాలభవన్ – ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్య ద్వారా ఉన్నత స్థాయిలోనికి వెళ్లిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్, కొకైన్, పాన్ పారాగ్, మత్తుపానియాలను వాడటం వల్ల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కనుక నిషేధిత మత్తు పదార్థాలు విక్రయాలు, వాడకాలను వాడవద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మశీల, నవజీవన్ బాలభవన్ ఏరియా కో ఆర్డినేటర్ శ్రీనివాస్, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు విజయ్ కుమార్ చాట్ల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్ గుమ్మళ్ల సృజన




**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా నూతన కలెక్టర్ గా గుమ్మళ్ల సృజన బాధ్యతలు స్వీకారం అనంతరం ఇంద్రకీలాద్రిపై కొలువు దీరిన శ్రీ కనకదుర్గమ్మ దర్శనం చేసుకొన్నారు. ఆమెకు ఆలయ సంప్రదాయం ప్రకారం అధికారులు స్వాగతం పలికారు.బుధవారం ఉదయం కలెక్టరేట్‌లో నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గుమ్మళ్ల సృజనకు వేద పండితులు ఆశీర్వచనం అందించిన అనంతరం కలెక్టర్‌కు అమ్మవారి చిత్రపటాన్ని దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కేఎస్ రామరావు చేతులు మీదుగా అందించారు.

## కుదప గ్రామంలో నూతన చేతి పంపు ఏర్పాటు



**రెడ్డిగూడెం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి):** రెడ్డిగూడెం మండలం కుదప గట్టు బజారు నందు సాగు నీటి సమస్య పరిష్కారం కోసం చేతి పంపుఏర్పాటు చేయటం జరిగింది , బాగా నీటి కోదువగా ఉన్న సమయం లో సర్పంచ్ రాధమ్మ , వైస్ ఎంపీపీ పాటిబండల్లా శ్రీనివాసరావు , వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు బలగని తిరుపతిరావు చొరవతో ఈ నూతన చేతి పంపును అమర్చటం జరిగింది.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 59 మంది వ్యక్తులుకు జరిమానా విధించిన న్యాయస్థానం వారు

**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పి. హెచ్.డి. రామకృష్ణ అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ నేపథ్యంలో బుధవారం 2వ, 4వ మరియు 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం59 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత ఆరవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి జి.లెనిన్ బాబు 12 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున మరియు మిగిలిన 47 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు.ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ శ్రీ పి. హెచ్.డి. రామకృష్ణ తెలియజేశారు.

## డిప్యూటీ సీఎం కలిసిన కైకలూరు ఎమ్మెల్యే కామినేని.



**కైకలూరు జూన్ 26 (వార్తా ప్రభ)** ఈరోజు మధ్యాహ్నం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయం లో డిప్యూటీ చీఫ్ మినిష్టర్ కొణిదల పవన్ కళ్యాణ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ మంత్రివర్యులు కైకలూరు నియాజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్.ఈ సందర్భంగా కామినేని నియోజకవర్గంలోని గ్రామాలలో మంచినీటి సమస్య గురించి మరియు కొల్లేరు శాశ్వత పరిస్కారం గురించి పవన్ కళ్యాణ్ తో చర్చించి వారికీ సంబంధిత సమస్యలపై వినతిపత్రం అందజేసారు.

## బెంజ్ సర్కిల్ ఫ్లై ఓవర్ కింద జరుగుతున్న బ్యూటిఫికేషన్ పై నగర కమిషనర్ పరిశీలన



**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నిత్యం రద్దీగా ఉండే యం జి రోడ్, బెంజ్ సర్కిల్ జంక్షన్ గల ఫ్లైఓవర్ కింద ప్రాంతమును విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బ్యూటిఫికేషన్ కై అధికారులకు ఇచ్చిన ఆదేశాలు పై బుధవారం ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రధానమైన జంక్షన్లో బెంజ్ సర్కిల్ జంక్షన్ ఒకటైనందున, కాలుష్యానికి తగ్గించే దిశగా గ్రీనరీ ని పెంచమని, వర్షం వల్ల రోడ్లు నిండి ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో సైడ్ డ్రైన్లలో సిల్ట్ తీయడమే కాకుండా, డ్రైన్ లో నీరు ప్రవాహానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని గతంలో అధికారులకు ఇచ్చిన ఆదేశాలు పై క్షేత్రస్థాయిలో పరిశీలించి, గ్రీనరీ నిర్వహణ సరిగా లేదని గమనించి ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోమని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పనిలో అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్లక్ష్యం వహిస్తే వెంటనే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తోపాటు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్ ) కె.సత్యవతి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ ) జి.సృజన, జోనల్ కమిషనర్ 3 శివరామకృష్ణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పార్క్స్ )ఏ యస్ ఎన్ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 3 సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న మరో వ్యక్తి నగర బహిష్కరణను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నగర పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ,

**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరంలో శాంతి భద్రతలకు, సామాన్య ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తూ, అవాంఛనీయ సంఘటనలకు, మత్తుపదార్ధాలను సేవించి అల్లర్లకు పాల్పడి, సమాజంలో అలజడి సృష్టిస్తున్న అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ ఏరియాకు చెందిన అలిపిరి వెంకటేష్ ఎలియాస్ బొజ్జా (32 ) యొక్క నగర బహిష్కరణను మరో ఆరు నెలలపాటు పొడిగిస్తూ ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ ఆదేశాలు ఇచ్చారు. అలిపిరి వెంకటేష్ ఎలియాస్ బొజ్జా (32 ) వివిధ నేరాలకు సంబంధించి అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్ళి బయటకు వచ్చిన అనంతరం కూడా తమ నేర ప్రవృత్తిని మార్చుకోకపోవడం వలన మరియు నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలుగ జేస్తున్నందున వీరిని ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధి నుండి బహిష్కరించారు. నగరంలో ఉన్న చెడునడత కలిగిన వ్యక్తులపై ఇప్పటికే పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించడం జరిగింది. వీరు ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే వారిపై కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో చెడు నడత కలిగిన వ్యక్తులు ప్రజా జీవనానికి భంగం కలిగించటంగాని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న పక్షంలో వారిని ఉపేక్షించకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదే విధంగా నేర ప్రవృత్తిని మార్చుకోకుండా నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఏర్పాటు చేసి అటువంటి వారి సమాచారం సేకరించి నగర బహిష్కరణ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ తెలియజేశారు.

## ఖాజీమాన్యంలో ప్రధాన డ్రెయిన్ పూడికతీత



**ఇబ్రహీంపట్నం, జూన్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి):**- ఇబ్రహీంపట్నం ఖాజీమాన్యం ప్రధాన డ్రెయిన్ పూడికతీత పనులను బుధవారం ప్రారంభించారు. ప్రధాన డ్రెయిన్ చెత్త, ఇతర వ్యర్థాలతో పూడుకుపోయి వర్షా కాలంలో మురుగునీరు పారుదల స్తంభించిపోయి పక్కనే ఉన్న ఖాజీమాన్యాన్ని ముంచెత్తుతోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు పొక్లెయిన్ తో ప్రధాన డ్రెయిన్ పూడిక తీయించారు. పనులను మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ పర్యవేక్షించారు. ఆయనతో పాటు స్థానిక కౌన్సిలర్లు చనమోలు నారాయణ రావు, ఉప్పుతల గోపాలరావు తదితరులు ఉన్నారు.

## అతిసార వ్యాధి నియంత్రణపై శిక్షణ కార్యక్రమం

**సింగనమల జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అతిసార వ్యాధి నియంత్రణపై ఒక్కరోజు శిక్షణకార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తరిమెల మెడికల్ ఆఫీసర్శంకర్ నాయక్ తెలిపారు.మంగళవారం శింగనమలఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే శిక్షణకు డీఎల్పీఓసుమన జయంతి,తరిమెల మెడికల్ ఆఫీసర్ శంకర్మండల అభివృద్ధి అధికారి రమణ,మండల విద్యాశాఖ అధికారి నరసింహారాజు, సిహెచ్గంగాధర్ తదితరులు హాజరయ్యారు.



# ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

- ప్రభుత్వ ఆకాంక్షలు, ప్రజల ఆశయాలకు అనుగుణంగా విధుల నిర్వహణ
- ప్రతిష్టాత్మక జిల్లాకు కలెక్టర్‌గా రావడం ఎంతో ఆనందంగా ఉంది
- ఎన్‌టీఆర్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గుమ్మళ్ల సృజన



**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతిష్టాత్మక ఎన్‌టీఆర్ జిల్లాకు కలెక్టర్‌గా రావడం చాలా ఆనందంగా ఉందని.. ఈ అవకాశం ఇచ్చిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని.. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేస్తానని జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్ గుమ్మళ్ల సృజన అన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో డాక్టర్ గుమ్మళ్ల సృజన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్న అనంతరం కలెక్టర్‌కు కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్ల అధికారులు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ 2015-16లో విజయవాడలో సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించానని.. మళ్లీ ఇక్కడే కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడంతో చాలా ఆనందంగా ఉందన్నారు. నిర్దేశించిన ప్రణాళికల మేరకు అందరి సహాయసహకారాలతో రాష్ట్రం, జిల్లా అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా జిల్లా అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ లక్ష్యాల సాధనకు కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో



సీజనల్ వ్యాధుల ముప్పు ఉంటుందని.. డయేరియాతో పాటు మలేరియా, డెంగీ వంటి వ్యాధులు కూడా ప్రబలే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉంటామని.. క్షేత్రస్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలు సీజనల్ వ్యాధుల బారినపడకుండా చర్యలు తీసుకుంటామన్నారు. తాగునీటికి ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి, శుభ్రమైన నీటిని ప్రజలకు అందిస్తామన్నారు. ఒకవేళ ఎవరైనా వ్యాధుల బారినపడితే నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామన్నారు. సమీకృత ప్రణాళిక ప్రకారం ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించేందుకు కృషిచేయనున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు.కలెక్టరేట్ సెక్షన్లను పరిశీలించిన కలెక్టర్: కొత్తగా బాధ్యతలు తీసుకున్న అనంతరం కలెక్టర్ సృజన.. కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. అడ్మిని స్ట్రేషన్, ల్యాండ్, కోఆర్డినేషన్, మెజిస్టీరియల్, లీగల్ సెల్, ఎన్నికల విభాగం తదితర సెక్షన్ల కార్యకలాపాలను పరిశీలించారు. కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల అధిపతులు.. జిల్లాస్థాయి అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేందుకు కృషిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. పౌర సరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ జె.సునీత, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, అడిషనల్ పీఆర్వో కె.రవి, ఏవీ సూపర్వైజర్ వీవీ ప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీసీవో ఎస్.శ్రీనివాసరెడ్డి, యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ జె.సుమన్, విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కేవీ సత్యవతి, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కేఎస్ రామరావుతో పాటు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, వివిధ ఉద్యోగ సంఘాల నేతలు తదితరులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలి

- విజయవాడ వెస్ట్ డివిజన్ డి సి పి హరికృష్ణ పిలుపు




**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయవాడ కమిషనరేట్ వెస్ట్‌డివిజన్ డీసీపీ టీ హరికృష్ణ పిలుపునిచ్చారు. విజయవాడ పోలీస్ వెస్ట్ డివిజన్, కేబీఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మాధకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహనా ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డీసీపీ హరికృష్ణ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. డ్రగ్స్ ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయన్నారు. ముఖ్యంగా యువత గంజాయి వంటి మత్తు పద్దార్థాలకు అలవాటు పడటం వలన వారి విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. యువత కొంతమంది కేవలం ఒకసారి రుచి చూద్దామని ప్రారంభించి దానికి బానిసలై జీవితాలను వృథా చేసుకుంటున్నారన్నారు. అంతేకాకుండా మత్తు పద్దార్థాలను సేవించినా, వాటిని కలిగి ఉన్నా చట్ట ప్రకారం శిక్షార్హులన్నారు. వారిని అరెస్ట్ చేస్తే కనీసం ఐదారు మాసాలు జైలు శిక్ష పడుతుందని చెప్పారు. వీటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. తల్లిదండ్రులు, గురువులకు పేరు తెచ్చే విధంగా విద్యార్థులు, యువకులు వ్యవహరించాలన్నారు. ఇటువంటి అంశాలపై చైతన్యం కలిగించేందుకు విజయవాడ పోలీసు శాఖ కళాశాలల యజమాన్యాలతో కలిసి అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులు మత్తుకు దూరంగా ఉండాలన్నారు. ఆ విధమైన సంస్కృతి యువతనే కాకుండా యావత్ సమాజాన్ని నాశనం చేస్తుందన్నారు. తమ విద్యాసంస్థల్లో తరచుగా ఈ విధమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థుల ద్వారా చుట్టూ ఉన్న సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ర్యాలీలో పోలీసు సిబ్బంది, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అధ్యక్షత వహించారు. వెస్ట్ జోన్ ఏసీపీ పీ మురళీకృష్ణారెడ్డి, కొత్తపేట సీఐ టీ గణేష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్స్ డీ పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## నీరు చెట్టు రైతుల బకాయిలు గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పెండింగ్ లో పెట్టడం దుర్మార్గం

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు
- సచివాలయంలో డాక్టర్ నిమ్మల ను కలిసి నీరు చెట్టు పెండింగ్ బిల్లులపై సమగ్ర నివేదిక సమర్పించిన ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు



**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 2014-2019మధ్య నీరు చెట్టు లో గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఉమ్మడి 13 జిల్లాల లో అన్ని రకాల అనుమతులతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు చేసిన పనులకు సంబంధించి వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా బిల్లులు చెల్లించకుండా పెండింగ్ లో పెట్టడం దుర్మార్గం అని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. బుధవారం ఉదయం నీరు చెట్టు పెండింగ్ బిల్లులపై రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నీరు చెట్టు పెండింగ్ బిల్లుల గ్రీవెన్స్ సెల్ బాధ్యులు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు సచివాలయంలోని జలవనురుల శాఖ కార్యాలయంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిర్మల రామానాయుడు ను కలిసి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించారు. ఇదే విషయమై బుధవారం సాయంత్రం విజయవాడలోని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుంచి ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో అన్ని రకాల అనుమతులు ఇచ్చి జీవో నెంబర్ 187 ద్వారా నీరు చెట్టు పథకంలో చెరువుల పూడికతీత,కాలువల పూడిక తీత, చెక్ డ్యాముల నిర్మాణం,పంట కుంటల నిర్మాణం తదితర నీటి సంరక్షణ పనులకును ఉమ్మడి 13 జిల్లాలలోని రైతులు,నీటి సంఘాల ప్రతినిధులు 18,544 పనులను రూ. 1,303 కోట్లతో పూర్తిచేసి సి.ఎఫ్.ఎం.ఎస్ టోకెన్ పడిన తరువాత బిల్లుల కోసం వేచి చూస్తున్న సమయంలో 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రకరకాల మెమోలతో కక్ష సాధింపు చర్యలు చేసి నిలుపుదల చేయగా అప్పటి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు 2021లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నీరు చెట్టు పెండింగ్ బిల్లుల ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేసి బకాయిలు ఉన్న రైతులను సమన్వయం చేసి గత వైసిపి ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో పనులు చేసిన రైతులు,నీటి సంఘాల ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంపై బిల్లులు చెల్లించమని హైకోర్టులో 9,391 రిట్ పిటిషన్లు వేయటం జరిగిందన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో మరలా 6,625 మంది రైతులు కోర్టు ధిక్కరణ పిటిషన్లు వేయగా 2022 మార్చి నుంచి 2024 ఏప్రిల్ వరకు గత ప్రభుత్వం గతి లేని స్థితిలో 20 జీ.వోలు ఇచ్చి రైతులకు రూ. 968 కోట్లు చెల్లించిందని ఇంకనూ రైతులకు రూ. 427 కోట్లు చెల్లించాలని మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలియజేశారు. గత వై.సి.పి ప్రభుత్వం లో నీరు, చెట్టు పనులు చేసిన రైతులకు సంబంధించి ఏమ్ బుక్ లో రికార్డు అయ్యి సి.ఎఫ్.ఎం.ఎస్ టోకెన్ పడకుండా రూ. 408 కోట్లు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.దీనిపై నిమ్మల రామానాయుడు స్పందిస్తూ దీనిమీద ఉన్నతాధికారుల నుంచి సమగ్ర నివేదిక తెప్పించి పూర్తిస్థాయిలో సమీక్షించి పనులు చేసిన రైతులను,నీటి సంఘాల ప్రతినిధులను ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ (బాపట్ల జిల్లా),గోదావరి పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పొత్తూరి రామాంజనేయ రాజు (పశ్చిమగోదావరి జిల్లా),కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (కృష్ణాజిల్లా),నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ యనమద్ది పుల్లయ్య చౌదరి (ఎన్టీఆర్ జిల్లా), కోనం రిజర్వాయర్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ గండి ముసలి నాయుడు (అనకాపల్లి జిల్లా)తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో మొక్కులు తీర్చుకున్న కూటమి నాయకులు



**చేజర్ల జూన్ 26 (వార్తాప్రభ)** మండలంలోని పాడేరు గ్రామంలో సర్పంచ్ గుమ్మా వెంకటేశ్వర్లు మరియు మాజీ సర్పంచ్ స్వర్ణ రాంప్రసాద్ అద్వర్యంలో బుధవారం పాడేరు పంచాయతీ లోని మజరా గ్రామమైన బొగ్గల వారి కండ్రిక గ్రామంలో గంగారపు రమణారెడ్డి మరియు బోయిళ్ళ హజరత్‌రెడ్డి వి.బుజ్జిరెడ్డి ఎ.పెంచల రెడ్డి పాడేరు భారతీయ జనతా పార్టీ నాయకులు లాలి వెంకటయ్య లాలి శ్రీనివాసులు మరియు చీర్లవారి కండ్రిక నాయకులు ఉడత రమణయ్య సానా శ్రీనివాసులు సిద్దంరెడ్డి పెంచల నరసింహులు మరియు పంచాయతీ యువ నాయకులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతము చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ నాయకులు మాట్లాడుతూ గతంలో ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా గెలిచి రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసి ఈ ఆత్మకూరు నియోజకవర్గానికి ఎనలేని కృషి చేయడంలో ఆయన పాత్ర చాలా గొప్పదని పేర్కొన్నారు. తిరిగి 2024 సార్వత్రిక ఎన్నికలలో ఆత్మకూరు నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అత్యధిక మెజారిటీతో గెలవడం మాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గతంలో మాదిరిగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈ నియోజకవర్గంలో చేసినట్లుగా రాబోయే ఐదు సంవత్సరాలలో ఆత్మకూరు నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో ఉండేందుకు ఆయన కృషి చేస్తారని భావిస్తున్నా మన్నారు. ఆత్మకూరు శాసన సభ్యులుగా తెలుగుదేశం పార్టీలో గెలిస్తే 101 టెంకాయలతో మొక్కుబడి తీర్చుకుంటామని అనుకున్న నేపథ్యంలో అఖండ మెజార్టీతో ఆనం రామనారాయణ రెడ్డి గెలుపొందడంతో ఆ మొక్కులు ఈరోజు తీర్చుకోవడం జరిగినదని తెలిపారు. అలాగే రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రిగా ఆనం రామనారాయణ రెడ్డి నియమితులు కావడంతో మరింత సంతోషంతో కూటమి పార్టీ కార్యకర్తలు నాయకులు మరింత ఉత్సాహంతో ఉన్నారని పేర్కొన్నారు.



## డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు కైకలూరు టౌన్ సిఐ ఆకుల రఘు




**కైకలూరు జూన్ 26 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి,ఏలూరు డిఎస్పి ఈ శ్రీనివాసులు యొక్క ఆదేశాలపై కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ ఆకులు రఘు ఆధ్వర్యంలో కైకలూరు టౌన్ పట్టణ ప్రాంతంలో ఉన్న విద్యాసంస్థలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే నష్టాలపై అవగాహనా కార్యక్రమం మరియు పట్టణంలో ర్యాలీ నిర్వహించినారు. రాష్ట్రాన్ని మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి యొక్క ఆదేశాల పై కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ ఆకులు రఘు వారి యొక్క సిబ్బందితో, విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను గురించి అవగాహన కలిగించడమైనది. ఈ సమావేశం లో కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ,ప్రపంచ మానవాళి పురోభివృద్ధికి పెనుభూతమైన గంజాయి ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత యొక్క ఆరోగ్యమునకు కలిగే నష్టాలను గురించి, భవిష్యత్ లో ఏ విధంగా వారి జీవితాలు పాడవుతయనే అంశంపై విద్యార్థులుకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ రాష్ట్రంలో మాదకద్రవ్యాలు లేకుండా చేయాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంకల్ప దీక్షతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో కైకలూరు టౌన్ పోలీస్ సిబ్బంది, గ్రామ మహిళా సంరక్షణా కార్యదర్శి లు కైకలూరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే సుజాత, వైస్ ప్రిన్సిపాల్,ఉదయ్ ప్రకాష్,యూత్ రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ డాక్టర్ హరి ప్రసాద్ , ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎంవిజయ్ కుమార్ మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు నూతన శాస్త్ర సాంకేతిక పద్ధతులను ఉపయోగించుకోవాలి

- సమున్నతి సంస్థ రాష్ట్ర ఇన్పుట్స్ విభాగ అధిపతి నిండు శ్రీనివాస్



**తొర్రూరు జూన్ 26(వార్తా ప్రభ)** రైతు ఉత్పత్తిదారుల సంస్థ మాటేడు వారి ఆధ్వర్యంలో సామూన్నతి సంస్థ హైదరాబాదు వారి సహకారంతో వ్యవసాయంలో నూతన పద్ధతులపై మాటేడు గ్రామంలోని సంస్థ ఫెర్టిలైజర్ షాపులో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సమూన్నతి సంస్థ రాష్ట్ర ఇన్పుట్స్ విభాగ అధిపతి మెందు శ్రీనివాస్ విచ్చేసి మాట్లాడుతూ రైతులు మారుతున్న శాస్త్ర సాంకేతిక పద్ధతులను ఉపయోగించుకొని పంటలలో అధిక దిగుబడులు పొంది ఆర్థికంగా ఎదగాలని సూచించారు ఎఫ్ పి ఓ ల భివృద్ధి కోసం తమ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తుందని తెలిపారు . రైతులకు అవగాహన కార్యక్రమాలు శిక్షణలు భూసార పరీక్షలు తోపాటు మార్కెటింగ్ వ్యవస్థను మధ్య దళారీ వ్యవస్థ లేకుండా కల్పించడమే తమ లక్ష్యామని అన్నారు. తొర్రూరు రైతు ఉత్పత్తిదారుల సంస్థకు 5 లక్షల రూపాయల అప్పును ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. వరంగల్ జిల్లా ఇన్చార్జి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఎఫ్ పిఓ ల ఆర్థిక అభివృద్ధి మా లక్ష్యమని ఎల్లవేళలా తమకు అందుబాటులో ఉంటానని మా సంస్థను ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమున్నతి సంస్థ కళ్యాణి హారతి పార్థు ప్రియ మైఖేల్ ఉత్పత్తిదారుల సంస్థ సంస్థ చైర్మన్ ఎం కృష్ణమూర్తి వైస్ చైర్మన్ కుంభ వెంకట్ రెడ్డి డైరెక్టర్లు దీకొండ వీరన్న అని రెడ్డి మధుసూదన్ రెడ్డి గూడేల్లి వెంకన్న ఎం సోమయ్య ఇన్ బాక్స్ ఆదర్శ రైతులు దీకొండ బిక్షపతి అనిల్ హరీష్ జకరయ్య భగవాన్ సింగ్ శ్రీకాంత్ కొమరారెడ్డి ఎస్ శ్రీను ఓ రాములు నగేష్ వీరయ్య లక్ష్మణ్ సింగ్ రైతులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు

– పారిశ్రామికవాడ ప్రణాళిక, అమలు, సుస్థిర పట్టణీకరణ సూత్రాల పట్ల ప్రశంస



**తిరుపతి :జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీ దర్శన్ స్టడీ టూర్లో భాగంగా 2023 బ్యాచ్ కు చెందిన ఆరుగురు ట్రైనీ ఐఏఎస్ అధికారులు (అసిస్టెంట్ కలెక్టర్లుగా శిక్షణలో వున్న) బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వీరికి సాదర స్వాగతం పలికారు. వారితో చర్చల సందర్భంగా, పారిశ్రామిక వృద్ధి, సుస్థిర పర్యావరణ వ్యవస్థ, సామాజిక బాధ్యతను సమన్వయం చేయడం ద్వారా ప్రపంచ స్థాయి వ్యాపార గమ్యస్థానంగా శ్రీసిటీ మారిందని ఆయన వ్యాఖ్యానించారు. స్థానిక ప్రజల ప్రమేయంతో ఈ ప్రాంత వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను పారిశ్రామిక శక్తి కేంద్రంగా శ్రీసిటీ ఎలా విజయవంతంగా మార్చిందో వివరించారు. మెగా పారిశ్రామికవాడ అభివృద్ధి పయనం, ఎదుర్కొన్న సవాళ్లుతో పాటు శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రగతి, ప్రత్యేకతలపై ప్రదర్శన ఇచ్చారు. ట్రైనీ ఐఏఎస్ అధికారుల పర్యటన పట్ల సంతోషం వ్యక్తం చేసిన డాక్టర్ సన్నారెడ్డి, వీరే కాకుండా దేశ విదేశాలకు చెందిన అధికారులు, వ్యూహకర్తలు, నిర్వాహకులు, సాంకేతిక నిపుణులు తమ అధ్యయనానికి శ్రీసిటీని ఎంచుకోవడం తమకు గర్వకారణమన్నారు. తమ అనుభవాలను వారితో పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. శ్రీసిటీ చక్కని ప్రణాళిక, అమలు, సుస్థిర పట్టణీకరణ సూత్రాలను ప్రశంసించిన ట్రైనీ ఐఏఎస్ ల బృందం, ఇతరులు అనుసరించాల్సిన ఒక మోడల్ గా దీనిని అభివర్ణించారు. శ్రీసిటీ అద్భుతమైన మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణం అందరినీ ఆకట్టుకుంటాయన్న వారు, తమ పర్యటనకు సహకరించిన శ్రీసిటీ ఎండీకి కృతజ్ఞతలు తెలిపారు. పర్యటనలో భాగంగా ట్రైనీ ఐఏఎస్ లు శ్రీసిటీ పరిసరాలు చుట్టిచూడడంతో పాటు ప్రముఖ ఏసీల తయారీ పరిశ్రమ డైకిన్ ఇండియాను సందర్శించారు. శ్రీసిటీ అధికారులతో చర్చల సందర్భంగా ఎంతో ఆసక్తిగా శ్రీసిటీకి సంబంధించిన వివిధ అంశాలపై ఆరా తీసి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే వారికి శిక్ష తప్పదు- ఈసీఐ

**అమరావతి జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్నికల ప్రక్రియకు విఘాతం కల్పించే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని భారత ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఇందుకు మాచర్ల మాజీ శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఉదంతమే నిదర్శమని తెలిపింది. ఈవీఎంలను ధ్వంసం చేసిన ఘటనకు సంబందించి ముందస్తు బెయిల్ పిటిషన్ను నేడు ఏపీ హైకోర్టు కొట్టి వేయడంతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు చేసిన సందర్భంగా భారత ఎన్నికల సంఘం స్పందించింది. రాజ్యాంగ బద్దంగా ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించే విషయంలో భవిష్యత్తులో ఇంక ఎవరూ ఇటువంటి దుశ్చర్యలకు సాహసం చేయరనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. ఈవీఎం డ్యామేజ్కు కారణమైన ఎమ్మెల్యేను అరెస్టు చేయడంతో ఈసీఐ ఆదర్శప్రాయమైన చర్యకు తార్కిక ముగింపు లభించింది. హోదాతో సంబంధం లేకుండా ఎవరూ చట్టానికి అతీతులు కాదనే సూత్రాన్ని ఇది బలపరుస్తుంది. %జుజ×% ఎన్నికల ప్రక్రియను పరిరక్షించడానికి కట్టుబడి ఉంది మరియు ప్రజాస్వామ్యాన్ని బెదిరించే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవటం ఎంతో ఆవశ్యకం. ఈవీఎంలను డ్యామేజ్ చేసిన వారిని అరెస్టు చేయడం అనేది ఎన్నికల సమగ్రతను కాపాడుకోవడంలో ఈ సి ఐ యొక్క అంకితభావానికి ఒక నిర్దిష్ట ఉదాహరణ.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మే 13 వ తేదీన జరిగిన ఎన్నికల సందర్భంగా మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని రెంటచింతల మండలోని పాల్వాయి గేటు పోలింగ్ స్టేషన్ నెం.202 లో అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే పి.రామకృష్ణారెడ్డి ఈవీఎంలను ధ్వంసం చేసిన ఘటనను భారత ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. శాసనసభలో సిట్టింగ్ సభ్యుడు (ఎమ్మెల్యే) ఉద్దేశపూర్వకంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం) ధ్వంసం చేయడం నేరపూరిత చర్యగా మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య ప్రక్రియపై జరిగిన ఘోరమైన దాడిగా కూడా ఇసిఐ పరిగణించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛాయుతమైన మరియు న్యాయమైన ఎన్నికలను నిర్వహించడానికి ఈవీఎంలు మూల స్తంభాలు. అటువంటి ఈవీఎంలను పాడు చేయడం వల్ల ఎన్నికల ప్రక్రియ యొక్క సమగ్రత దెబ్బతింటుంది, ఓటర్లు ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉంది మరియు ఎన్నికల ఫలితాల చట్టబద్ధతపై సందేహాన్ని కలిగిస్తుంది. దేశంలో ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించాల్సిన భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఈ సంఘటనను చాలా తీవ్రంగా పరిగణించింది మరియు ఆదర్శప్రాయమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వీడియో ఫుటేజ్ లను పరిశీలించిన తర్వాత, ఎమ్మెల్యేను తక్షణమే అరెస్టు చేయాలని మే 21న ఈసీఐ ఆదేశించింది.

# మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి






**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి అన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగ బుధవారం ధన్వంతరి ఫార్మాసూటికల్ కళాశాల, సుజాతనగర్ లో జరిగిన న్యాయ చైతన్య కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్యఅతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతకు దుఃఖం కలిగిన సందర్భములలో మత్తు పదార్థాలకు అలవాటు పడి దానిని వ్యసనంగ మార్చుకుంటున్నారని అన్నారు. బంధాలు లేకపోవడం కూడా డ్రగ్స్ అలవాటుకు కారణమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు. ముఖ్యంగ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగ ఉండాలని అన్నారు. కళాశాలలో మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల పై జరిగే అనర్థాలపై కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ కలిగి చెడు అలవాటులకు లోను కాకుండా ఉండాలని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సి. రాజ్యలక్ష్మి అన్నారు. కార్యక్రమం అనంతరం మత్తుపదార్థములకు దూరంగా ఉంటామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, కళాశాల చైర్మన్ డాక్టర్ ఏ.భాస్కర్, వైస్ చైర్మన్ డాక్టర్ సి. రాజ్యలక్ష్మి, సుజాతనగర్ ఎస్సై జుబేదా బేగం,ప్రిన్సిపల్స్ డాక్టర్ రామ కోటేశ్వరరావు, డాక్టర్ జి. నాగరాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో నేడు డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క పర్యటన

- మంత్రులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన
- స్వర్గస్థులైన పద్మశ్రీ ఆవార్డు గ్రహీత సకిన రాంచంద్రయ్యకు నివాళీలు అర్పించనున్న భట్టి
- భట్టితో కలిసి పర్యటన చేయనున్న మంత్రులు కోమటిరెడ్డి, పొంగులేటి, తుమ్మల




**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం కొత్తగూడెంలో పర్యటిస్తున్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు కొత్తగూడెం శాసనసభలు కూనంనేని సాంబశివరావు లతో కలిసి కొత్తగూడెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేస్తారు. వర్ష కాలం నేపత్యంలో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా గోదావరి వరదలపై కలెక్టరేట్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షిస్తారు. ఆతరువాత సహచర మంత్రులతో కలిసి మనుగూరు బయలుదేరి వెళ్లి మాతృవియోగం పొందిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను పరమార్శిస్తారు. అదే విధంగా ఇటీవల స్వర్గస్థులైన పద్మశ్రీ ఆవార్డు గ్రహిత సకిన రాంచంద్రయ్య కుటుంబ సభ్యులను పరమార్శించి ప్రగాడ సంతాపం సానుభూతి తెలియజేస్తారు.లి

**డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క పర్యటన వివరాలు ఇలా**

డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క సహచర మంత్రులతో కలిసి గురువారం ఉదయం హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి కొత్తగూడెంకు ఉదయం 9.30గంటలకు హెలిక్యాప్టర్లో బయలుదేరుతారు. ఉదయం 10.40 గంటలకు కొత్తగూడెంలోని ప్రగతిమైదాన్ ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులకు కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ ఐటీడీఏ పి.ఒ, జిల్లా ప్రజాప్రతినిధులు ఇతర అధికారులు స్వాగతం పలుకుతారు. విద్యానగర్ డిస్టిక్ మినరల్ ఫండ్స్ రూ.4కోట్లతో సైడ్ పనులకు శంకుస్తాపన చేసిన ఆనంతరం పోస్టుఆఫీసు సమీపంలో అమృత్ 2.0 నిధులు రూ.124 కోట్లతో కొత్తగూడెం మున్సిపాలిటికి శాశ్వత మంచినీటి సరఫరా పథకం పనులకు శంకుస్థాపన చేస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. మధ్యాహ్నం 12.15 గంటలకు కలెక్టరేట్ చేరుకొని వర్షకాల నేపత్యంలో గోదావరి వరదలు వస్తే తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 1.45 గంటలకు కొత్తగూడెం నుంచి హెలిక్యాప్టర్ బయలుదేరి మనుగూరుకు చేరుకుంటారు. ఇటీవల స్వర్గస్తులైన పద్మశ్రీ ఆవార్డు గ్రహీత సకిన రాంచంద్రయ్య కుటుంబ సభ్యులను పరమార్శించి రాంచంద్రయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళీలు అర్పిస్తారు. ఆతరువాత పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నివాసానికి చేరుకుంటారు. మాతృవియోగం పొందిన ఎమ్మెల్యే వెంకటేశ్వర్లును పరమార్శించిన ఆనంతరం హెలిప్యాడ్ చేరుకొని మనుగూరు నుంచి బయలుదేరి హైదరాబాద్ వెళ్తారు. డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రుల పర్యటన నేపత్యంలో పోలీసులు బందోబస్తు చర్యులు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తోన్నారు.

# ఆషాఢ మాసంలో శాకాంబరీ వేడుకలపై దుర్గ గుడి ఈ ఓ ఆధ్వర్యంలో అధికారులు సమావేశం ఏర్పాటు



**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి పై దేవస్థానం నందు రానున్న ఆషాడ మాసం మరియు శాకాంబరీ దేవి ఉత్సవములు పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం చేయవలసిన ఏర్పాట్లు గురించి బుధవారం మహామండపం 4 వ అంతస్తు నందు ఆలయ కార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామరావు ఆలయం లోని అన్ని విభాగముల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ కార్యనిర్వహణాధికారి తో పాటుగా ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ మరియు వైదిక సిబ్బంది, కార్యనిర్వాహక ఇంజినీర్లు కే.వి.ఎస్ కోటేశ్వర రావు, లింగం రమ గార్లు, డై ఈ ఈ, ఏ ఈ ఈ లు, ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.సమావేశం నందు ఆషాడ మాసం(06-07-2024 నుండి 05-08-2024) మరియు దేవస్థానం నందు జూలై 19 నుంచి 21 వరకు నిర్వహించు శాకంబరీ దేవి ఉత్సవముల గురించి, వివిధ విభాగముల వారు చేపట్టవలసిన విధుల గురించి చర్చించారు. గతంలో శాకంబరి దేవి ఉత్సవములను రైతులు, వ్యాపారులు మరియు అందరూ ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు సమర్పించి శాకంబరీ దేవి ఉత్సవముల నందు పాలుపంచుకుని దిగ్విజయం చేయడం జరిగిందని, ఈ ఏడాది కూడా ప్రజలు అందరూ ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు దేవస్థానం నందు సమర్పించి రసీదు పొంది శాకంబరీ దేవి ఉత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించుటలో పాలు పంచుకొని అమ్మవారి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అదేవిధంగా ఆషాడ మాసం సందర్భంగా జగజ్జనని అమ్మవారికి భక్తులు పెద్ద ఎత్తున పవిత్ర సారే సమర్పించు సందర్భంగా భక్తుల కొరకు దేవస్థానం వారు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఆలయం నందు వర్షాలు సమృద్ధిగా పడి, పాడిపంటలతో రాష్ట్రం మరియు రైతులు సుభిక్షంగా ఉండాలని నిర్వహించు శాకంబరీ దేవి ఉత్సవములలో అందరూ పాలుపంచుకొని అమ్మవారి స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరారు.మరియు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ ఉమ్మడి దేవాలయాల కమిటీ వారు గత సంవత్సరంల వలే ఈ ఏడాది కూడా జులై 14న బ్రాహ్మణ వీధి, జమ్మిదొడ్డి నుండి ఊరేగింపుగా బయలుదేరి ఆలయం కు చేరుకొని అమ్మవారికి బంగారు బోనం, పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించుటకు కావలసిన ఏర్పాట్లు గురించి చర్చించారు..

# ఘనంగా కే. జయరాం జన్మదినోత్సవ వేడుకలు



**కళ్యాణదుర్గం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కీర్తిశేషులు కే. జయరాం జన్మదినోత్సవ సందర్భంగా జయరాం కుటుంబ సభ్యులు బుధవారం కుందుర్పి జూనియర్ కళాశాలలో కామర్స్ గ్రూపు నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వచ్చినవారికి నగదు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్లా కిషోర్, కరణం మల్లికార్జున, బాబు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి, రిటైర్డ్ ఆంగ్ల ఉపన్యాసకులు మల్లికార్జున, విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ బెటర్మెంట్ ఫలితాలలో నారాయణ విద్యార్థుల విజయ భేరి

- విద్యార్థులను అభినందించిన డీజీఎం



**ఎమ్మిగనూరు జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మిగనూరు ,జూన్ 26 ఏపీ లో 2023-2024 విద్య సంత్సరం లో ఏపీ ఇంటర్ బెటర్మెంట్ ఫలితాల్లో రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని నారాయణ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ బెటర్మెంట్ ఫలితాలలో నారాయణ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించి టౌన్ ఫస్ట్ టాపర్ గా జి గాయత్రి 465 , మరియు టౌన్ సెకండ్ టాపర్ గా ఎన్ శివాని 464 మరియు ఎస్ హిమప్రియ 464 మార్కుల తో లక్ష్మీ ప్రసన్న 461 మరియు కె శ్రీ హర్షిని 461 టౌన్ టాపర్లుగా నిలిచారు, వీరితోపాటు 55 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించి మరియు 88.38% పాస్ పర్సంటేజ్ తో నారాయణ ఎమ్మిగనూరు నారాయణ విజయదుందిబి మోగించింది , విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులు ,తల్లిదండ్రులు,అధ్యాపక బృందానికి నారాయణ కళాశాల డిజీఎం గోవర్ధన్ రెడ్డి, డీన్ ఆంజనేయ రెడ్డి,విశ్వనాథ్ రెడ్డి, ఎమ్మిగనూరు నారాయణ కళాశాల ఏజీఎం రమణా రెడ్డి, ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ బాబా మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.

# యదేచ్ఛగా పుస్తకాలు అమ్ముతున్న పట్టించుకోని డీఈఓ నారాయణరెడ్డి

విద్యాసంస్థలకు కొమ్ముగాస్తున్న ప్రభుత్వం




**వలిగొండ: జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పవిత్రాత్మ ప్రవేట్ స్కూలుకు సంబంధించిన పుస్తకాలు ఏదేచ్ఛగా అమ్ముతుంటే విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు ఎస్సి,ఎస్టి,బిసి విద్యార్థి సంఘం నాయకులు పుస్తకాలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని ఫోన్ చేసి చెప్పిన మాకు సంబంధం లేదు అని చెప్పిన యాదాద్రి డీఈవో నారాయణరెడ్డి,ఎంఈఓ శ్రీధర్ జిల్లాలో పూర్తిగా విఫలం అయిపోయిన విద్యావ్యవస్థ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది పిల్లల ప్రాణాలతో చెలగాటలాడుతున్న డీఈవో నారాయణరెడ్డి పుస్తకాలు పట్టుకొని రూములు చూపించిన పట్టించుకోని డిఈవో అది పొంగ మాకు సంబంధం లేదు అని బెదిరిస్తున్న డీఈవో నారాయణరెడ్డి జిల్లాలో విద్యా వ్యవస్థ అసమర్ధత వల్ల ప్రైవేటు స్కూలు ఇష్టానుసారంగా బస్ ఫీజ్ అని బుక్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ యూనిఫామ్ ఫీజ్ అని విద్యార్థుల రక్తం తాగుతున్న దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా నిద్రపోయిన యాదాద్రి జిల్లా విద్యా వ్యవస్థ ఆఫీసర్ల నిర్లక్ష్యం వల్ల గత 2 సంవత్సరాల వ్యవధిలో 5 విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు ఎంతో మంది తల్లిదండ్రులు ఫీజు కట్టలేక ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి జిల్లాలో ఉన్నది ప్రవేట్ విద్యాసంస్థలకు కొమ్ముగాస్తున్న యాదాద్రి జిల్లా విద్యావ్యవస్థ ప్రభుత్వం మీద తిరగబడాలని డిఈఓ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించడం లేదు గవర్నమెంట్ ను బదనం చేయాలని చూస్తున్న యాదాద్రి డిఈఓ మీద చర్యలు తీసుకోవాలి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి అధికారి వ్యవస్థను తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు విద్యార్థి తల్లిదండ్రులు ఎస్సి,ఎస్టి,బిసి వి సంఘాలు ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు సల్ల మనీల్, లింగస్వామి,సరిత, మహేందర్,భాస్కర్,విజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

# డిజిపిని సత్కరించిన బాడిత శంకర్

- గత ఐదు సంవత్సరాలుగా డ్రగ్స్, స్పా ల పేరుతో వ్యభిచారం
- బెట్టింగులు, మద్యం మాఫియా... చేతిలో యువత బలి
- అంతా వైసిపి నేతల కను సన్నల లోనే...!
- కఠిన చర్యలు తీసుకోవాలని డిజిపి కి వినతి పత్రం
- జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్

సానుకూలంగా స్పందించిన డిజిపి



**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గంజాయి,డ్రగ్స్,క్రికెట్ బెట్టింగ్... వంటి వాటితో యువత దారి తప్పుతున్నారని.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఆంధ్రప్రదేశ్ డిజిపి ద్వారక తిరుమలరావును ఆయన ఆఫీసులో కలిసి అర్జీని అందజేశారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్లకు తోడు స్పా ముసుగులో వ్యభిచారం, గుట్కాల విక్రయం, అక్రమ మద్యం కూడా యదేచ్ఛగా వైసిపి నాయకుల కనుసనల్లోనే సాగిందని అన్నారు.వీటన్నిటి మూలాలు.. విజయవాడలోనే ఉన్నాయి. విజయవాడను సెంట్రల్ హబ్ గా చేసుకుని రాష్ట్ర మొత్తం సరఫరా అవుతున్నాయని పేర్కొన్నారు.వీటి వలన యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడుతుందని...దీనిపైన మీరు దృష్టి పెట్టి.. డ్రగ్స్, బెట్టింగ్ మాఫియా, మద్యం మాఫియా, అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపాలని డిజిపి కి అర్జీ ఇవ్వగా సానుకూలంగా స్పందించి.. అసాంఘిక శక్తుల పీచమనుస్తామని.. తెలిపారని అన్నారు.అలాగే డీజీపీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా డిజిపి ద్వారకాతిరుమల రావుకు సెలవా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన లీగల్ సెల్ గంజి పవన్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ప్రవేశ పరీక్ష పెట్టడం చట్టరీత్యా నేరం
- అడ్మిషన్ ఫీజు పేరుతో అక్రమ డొనేషన్లు వసూలు



**ఎమ్మిగనూరు,జూన్ 26 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు లోనే స్థానిక ఎంపీడీవో సమావేశ భవనంలో ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాల సమావేశం స్థానిక ఎంఈఓ 1 ఎంఈఓ 2 ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని విద్యార్థి సంఘాలు అడ్డుకొని ఎంఈఓ ఆంజనేయులు మరియు మధు సూదనకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు నరసన్న ఖాజా కృష్ణ సురేంద్ర రఘు విజయ్ మాట్లాడుతూ కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ ఫీజు పేరుతో అక్రమ డొనేషన్లు వసూలు చేస్తూ అలాగే ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రవేశం పొందాలంటే ఎంట్రెన్స్ ఎగ్జామ్ పాస్ అవ్వాలని నిబంధన పెట్టడం అన్యాయమని అలాగే స్కూల్లోనే బుక్స్ బ్యాగ్స్ షూస్ బట్టల సైతం అమ్మతో విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా మార్చాలని అదేవిధంగా విద్యాపు చట్టం ప్రకారం 25% ఉచిత సీట్లు పొందిన విద్యార్థులు సైతం ఫీజు కట్టాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తేవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు కళ్లెం వెయ్యకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే జన్మదినాన ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల వితరణ



**కృత్తివెన్ను,జూన్ 26 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ జన్మ దినాన్ని పురస్కరించుకొని కృత్తివెన్ను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు కృత్తివెన్ను తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేక్ ను కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. తదనంతరం కృత్తివెన్ను మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు, మరియు ఆసుపత్రి సిబ్బందికి వివిధ రకాలైన పండ్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయుకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, అందుకు దేవుని చల్లని దీవెనలు ఆయనపై ఉండాలని తాము ఆకాంక్షిస్తున్నట్లు టిడిపి నాయకులు, ఉమ్మడి పార్టీల నాయకులు ముక్తకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, మండల నాయకులు దాసరి బాల యేసు, పాలపర్తి తాతాజీ, బూసి ( భూషణం), జన్యావుల శ్రీను, రాజు, పిన్నింటి బాబు,శ్రీను,జనసేన మరియు బిజెపి నాయకులు తోట దుర్గారావు,తోట శ్రీను, మరియు ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతల్ లో కాగిత పుట్టినరోజు వేడుకలు



**పెడన,జూన్ 26 (వార్తాప్రభ) :** హైదరాబాద్ చింతల్ లో బుధవారం పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పుట్టినరోజువేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి ఫౌండేషన్ చిన్న పిల్లల అనాథ శరణాలయంలో పిల్లలతో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు కృష్ణ ప్రసాద్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణ ప్రసాద్ పిల్లలకు వీడియో కాల్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పిల్లలకు స్వీట్స్ పళ్ళు బుక్స్ మరియు నిత్యవసర సరుకులు పంచారు ఈ కార్యక్రమంలో పెడన మండలం కొంగంచర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతం శివరామకృష్ణ కోటేశ్వరరావు గోవర్ధన్ ఉమామహేశ్వరరావు హరికృష్ణ మరియు ప్రసాద్ పాల్గొన్నారు.

# పిల్లల ప్రవర్తనలో అనుమానస్పద మార్పులు ఉంటే పోలీసులకు తెలపండి - ఎమ్మెల్యే పులివర్తి నాని



**చంద్రగిరి,జూన్ 26 (వార్తాప్రభ) :** పిల్లలలో అనుకోని అనుమానస్పద మార్పులు ఉంటే దయచేసి పోలీసులకు తెలపాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా మాదకద్రవ్య వ్యతిరేక నవ సమాజ నిర్మాణం చేపడుదామని, గ్రామీణ యువత మాదక ద్రవ్యాల భారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఇందుకోసం యువ తకు అవగాహన కల్పించాలని కుప్పం ముఖ్యమంత్రి పర్యటనలో వున్న ఎమ్మెల్యే పులివర్తి నాని సెల్ ఫోన్ ద్వారా అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యసనంగా మారి పలు రకాల నేరాలకు దారీ తీస్తున్నందున యువత వాటి వినియోగానికి దూ రంగా ఉండటం శ్రేయస్కరమని తెలిపారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాల వినియోగించే వారు అనారోగ్యం పాలై జీవితాలను నాశనం చేసుకుంటే, వారిని నమ్ముకున్న కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉన్నందున యువత భాధ్యత గల నడవడిక, మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. గత పాలకులు చేసిన స్వార్థపూరిత కార్యక్రమాల వలన యువత భవిష్యత్తు మత్తు పదార్థాలతో అంధకారంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులుమాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకునే చర్యలకు తెలుగు దేశం పార్టీ పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. చంద్రగిరిని మత్తు పదార్థాల రహిత నియోజకవర్గం తీర్చిదిద్దటానికి అందరూ కృషి చేద్దామన్నారు. ఇందుకోసం పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని యువత ఉన్నత స్థాయికి చేరుకోవాలి



**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** యువతకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి అని ప్రిన్సిపాల్ /కన్వీనర్, శ్రీమతి ఎల్.గౌరిమణి మరియు జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీ దేవరపల్లి విక్టర్ బాబు అన్నారు. బుధ వారం 26-06-2024 వ తేది న కృష్ణా జిల్లా, గుడివాడ, కె.బి.ఆర్ గవర్నమెంట్ ఐ.టి.ఐ నందు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కాంపస్ ప్లేస్ మెంట్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా లో దాదాపు 180 మంది అభ్యర్థులు పాల్గొన్నారు వారిలో 99 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారు అని తెలిపారు. కార్యక్రమంలో 12 కంపెనీల ప్రతినిధులు, జిల్లా నైపుణ్యాధికారి, శ్రీ ఎస్.శ్రీనివాసరావు మరియు ఉపాధి కల్పన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 29న పంతం సందీప్ పుట్టినరోజు.. మెగా రక్తదాన శిబిరం..



**కాకినాడ రూరల్,జూన్ 26 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు అనే నానాజీ తనయుడు యువకిశోరం పంతం సందీప్ పుట్టినరోజు పురస్కరించుకుని శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో గ్లాస్ హౌస్ సెంటర్ కాకినాడ వద్ద జూన్ 29వ తేదీ ఉదయం 9 గంటల నుండి మెగా రక్తదాన శిబిరం నిర్వహణ జరుగుతుంది.కావున పంతం నానాజీ అభిమానులు, సందీప్ శ్రేయోభిలాషులు, స్నేహితులు, జనసైనికులు, కూటమి కార్యకర్తలు, అభిమానులకు తెలియజేయడమైనది.

# అధైర్యపడొద్దు... అండగా ఉంటా!

- “ప్రజాదర్బార్” కు తరలివచ్చిన ప్రజలకు లోకేష్ భరోసా
- సమస్యలు విన్నవించేందుకు ఉదయం నుంచే బారులు తీరిన జనం





**మంగళగిరి,జూన్ 26 (వార్తాప్రభ) :** కష్టాల్లో ఉన్నవారికి అండగా నేనున్నానంటూ సమస్యల పరిష్కారం కోసం “ప్రజాదర్బార్” కు తరలివచ్చిన ప్రజలకు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో బుధవారం నిర్వహించిన “ప్రజాదర్బార్” కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే నారా లోకేష్ ను నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించేందుకు బారులు తీరారు. ఎవరూ అధైర్యపడవద్దని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని యువనేత హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి వద్ద నుంచి వినతిపత్రాలు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తాం..** మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సభ్యుల గౌరవ వేతనాలు పెంచాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తమకు నెలకు రూ.3వేల గౌరవ వేతనం ఇస్తున్నారని, దీనిని రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచాలని కోరారు. పాఠశాలల్లో అదనంగా రాగిజావ, కోడిగుడ్లు ఉడకబెట్టేందుకు ఎలాంటి అదనపు వేతనం ఇవ్వడం లేదని, అందుకయ్యే గ్యాస్ కూడా తమ జీతం డబ్బుల నుంచే ఖర్చుపెట్టుకుని విద్యార్థులకు అందిస్తున్నామని వాపోయారు. జీతాలు సక్రమంగా అందడం లేదని, పని ఒత్తిడి కూడా అధికంగా ఉందని లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో తమ సమస్యలను వినేవారు కూడా కరువయ్యారని, కూటమి ప్రభుత్వం ద్వారానే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి ప్రజాదర్బార్ కు వచ్చామన్నారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తామని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజనంలో ప్రస్తుతం విద్యార్థులకు అందించే మెనూను అడిగి తెలుసుకున్నారు. మెనూ ఏవిధంగా ఉంటే విద్యార్థులు ఇష్టపడతారో వివరాలు ఇవ్వాలని తనను కలిసిన కార్మికులను కోరారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సభ్యుల సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**దివ్యాంగ పెన్షన్ అందించండి..** దివ్యాంగులైన తమకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం చినకాకానికి చెందిన మంచాల సీతారామయ్య, ఓబులమ్మ దంపతులు లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్వర్ణకార చేతివృత్తిపై జీవనం సాగించే తాను అనారోగ్యానికి గురై ఇంటికే పరిమితం అయ్యానని, పెన్షన్ మంజూరు చేయించి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన బుట్టా పానకాలు కోరారు. విదేశాల్లో ఎంబీబీఎస్ చదువుతున్న తన కుమార్తెకు విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థికసాయం చేయాలని ఉండవల్లికి చెందిన ఆలపాటి సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుడైన తనకు నాలుకు చక్రాల మీటర్ సైకిల్ ఇప్పించి ఆదుకోవాలని తాడేపల్లి మండలం సీతానగరానికి చెందిన ఎస్.రమేష్ విన్నవించారు. మంగళగిరి పట్టణంలో ఆశావర్కర్లుగా పనిచేస్తున్న తమకు పనికి తగ్గ జీతం ఇవ్వాలని, పని ఒత్తిడి తగ్గించాలని, సెలవులు మంజూరు చేయించాలని ఆశావర్కర్లు కోరారు. 2022 సంవత్సరంలో వెలువడిన 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను త్వరగా భర్తీ చేయాలని ఏపీ నిరుద్యోగ యువత విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం కొమ్మాది గ్రామంలో నకిలీ సర్టిఫికెట్లు తయారుచేసి సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పి.సన్యాసిరావుపై చర్యలు తీసుకోవాలని విశాఖకు చెందిన బి.ప్రవీణ్ కుమార్ కోరారు. పరిమి కాలువ కింద తనకు మంజూరు చేసిన ఎకరం బంజరు భూమికి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని గుంటూరు జిల్లా తాడికొండకు చెందిన ఈ.విజయకుమారి కోరారు. డిగ్రీ చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని మంగళగిరికి చెందిన టి.కృష్ణ చైతన్య విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# ఘనంగా ఫాదర్ గుజ్జుల పుటినరోజు వేడుకలు

**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** ఎంతో మందికి దేవుని పట్ల విశ్వసం నేర్పించి, నేటి యవ గురువులకు అదర్శవంతంగా తీసుకోవలసిన వ్యక్తి ఫాదర్ గుజ్జుల మైఖేల్ అని ఫాదర్లు శ్రీకాంత్, వరప్రసాద్‌లు అన్నారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్ లోని మౌంట్ కార్మల్ మాత (ఆర్‌సియం) దేవాలయం విచారణ గురువు ఫాదర్ గుజ్జుల మైఖేల్ జన్మదిన వేడుకలను విశ్వాసుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ గురువు ఫాదర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఫాదర్ గుజ్జుల మైఖేల్ తన జీవితంలో ఎంతో మందికి సహాయం అందించి దేవుని మార్గంలో నడిపించడం జరిగిందన్నారు. అయన మరీన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షుడు ఏలేటి విలియం జోషి, సభ్యులు వీరబత్తిన జీవరత్నం, ఇంటి స్వామి దాసు, ఉపదేశకులు దార సబాష్టిన్, ఆంథోని, క్రీస్తురాజు, భాస్కర్, సిస్టర్లు, యూత్ సభ్యులు, మరియదళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ పాల సంఘం అధ్యక్షునిగా జన్ను సీతయ్య



**పెడన,జూన్ 26 (వార్తాప్రభ) :** పెడన మండలం నందిగామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన అధ్యక్షునిగా జన్ను సీతయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ కార్యాలయంలో బుధవారం నాడు పాలకవర్గం సమావేశం జరిగింది. ప్రస్తుత అధ్యక్షుడు యర్రంశెట్టి మహా లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డైరెక్టర్లు అందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతయ్య పేరును ఏకగ్రీవంగా ఆమోదించారు. జూన్ 30 వరకు మహా లక్ష్మయ్య అధ్యక్షునిగా కొనసాగనున్నారు. జూన్ ఒకటవ తేదీ నుంచి సీతయ్య రెండు సంవత్సరాలు పాటు బాధ్యతలు నిర్వహించనున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సీతయ్యను పలువురు అభినందించారు.


# నేడే ప్రభుత్వం ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ “రామోజీ” సంస్మరణ కార్యక్రమం



**పెనమలూరు, జూన్ 26 (వార్తాప్రభ) :** స్వర్గీయ రామోజీరావు సంస్మరణ సభ ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. ఈనెల 27వ తేదీ పెనమలూరు మండలం తాడిగడప-ఎనికెపాడు 100 అడుగుల రోడ్డు అనుమోలు గార్డెన్స్ లో నిర్వహించనున్న రామోజీరావు సంస్మరణ సభ కార్యక్రమం ఏర్పాట్లు బుధవారం పలువురు మంత్రులు పరిశీలించారు. రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్, రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, ఏపీ సి ఆర్ డి ఏ కమిషనర్ కాటంనేని భాస్కర్, కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, సృజన, ఇరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు, అధికారులతో కలిసి మంత్రి కొలుసు పార్థసారథి ప్రధాన వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పేదల ఆర్థిక పరిస్థితులు వారి అవసరాలకు అనుగుణంగా మెరుగుపరచిన గొప్ప వ్యక్తి రామోజీరావు అని, చిన్న బడ్జెట్ తో గొప్ప సినిమాలు తీసి గొప్ప విజయాలు సాధించి సినీ రంగానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ముఖ్యంగా రైతులను ఎడ్యుకేట్ చేసేందుకు అన్నదాత పత్రిక ద్వారా ఎనలేని కృషి చేశారన్నారు. ముఖ్యమంత్రి ఆయన చేసిన సేవలను స్మరించుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని, సినీ రంగ ప్రముఖులు ఎందరో ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారన్నారు. రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్వర్గీయ రామోజీరావు పత్రికా, సినీ రంగానికి ఎనలేని సేవలు చేశారని, వారికి ఘనంగా నివాళులర్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు, దేశవ్యాప్తంగా ప్రముఖులు ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని, ఇందుకోసం అధికారులు సకల ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. పోలీస్ శాఖ ఐజి అశోక్ కుమార్ ,జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల జాయింట్ కలెక్టర్లు గీతాంజలి శర్మ, సంపత్ కుమార్, ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం, అదనపు సంచాలకులు వాణి, సమాచార శాఖ అదనపు సంచాలకులు ఎల్ స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు కిరణ్, కస్తూరి, సిఐఇ మధుసూదన్, ఆర్ ఐ ఈ కృష్ణారెడ్డి, జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తోటకూర తింటే గుండె సమస్యలు రావా..




ఆకుకూరల్లో తోటకూర కూడా ఒకటి. దీనిని తినడం వల్ల చాలా లాభాలే ఉంటాయి. అవేంటో తెలుసుకోండి.ఆకుకూరలు ఆరోగ్యానికి చాలా మంచివి. అందులో బచ్చలికూర, మెంతి కూర, తోటకూర, గోంగూర చాలానే ఉంటాయి. ఇందులో తోటకూర గురించి తెలుసుకుందాం. దీనిని తినడం వల్ల కలిగే లాభాల గురించి తెలుసుకోండి.

**తోటకూర..** తోటకూర చాలా రుచిగా ఉంటుంది. అంతే హెల్దీ కూడా. ఇది ఎరుపు, ఆకుపచ్చ, ఊదా రంగుల్లో కూడా కనిపిస్తుంది. దీనిలో కాల్షియం, మెగ్నీషియం, జింక్, ఐరన్, విటమిన్ ఎ వంటి అవసరమైనన్నీ పోషకాలు ఉన్నాయి. దీనిని తీసుకోవడం వల్ల రక్త ఉత్పత్తి పెరిగి ఎముకలు దృఢంగా మారతాయి. అంతేకాకుండా షుగర్ వ్యాధి కంట్రోల్‌లో ఉంటుంది.

**ఎముకలకి బలం..** ఎముకల్ని బలాన్ని అందించంలో, కీళ్ళనొప్పులని దూరం చేయడంలో ఆకుకూరలు హెల్ప్ చేస్తాయి. మరీ ముఖ్యంగా, కాల్షియం, మెగ్నీషియం, జింక్, కాపర్ వంటి ఖనిజాలు ఎముకల్ని దృఢంగా చేసి సమస్యల్ని తగ్గిస్తుంది.

**షుగర్ లెవల్స్..** రక్తంలో షుగర్ లెవల్స్‌ని తగ్గించడంలో మెంతులు హెల్ప్ చేస్తాయి. ఈ ఆకుల్లోని పదార్థాలు శరీరంలో ఇన్సులిన్‌ని సరైన మొత్తంలో బ్యాలెన్స్ చేస్తాయి. చక్కెర జీవక్రియని మెరుగ్గా చేస్తాయి. దీని వల్ల రక్తంలోని అదనపు చక్కెర శరీరంలోని కణాల్లోకి వెళ్ళి షుగర్ లెవల్స్‌ని ఒక్కసారిగా పెంచదు. దీంతో షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర కంట్రోల్ అవుతుంది.

**రక్తహీనత..** తోటకూరలో ఐరన్, విటమిన్ సి, బి9 వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్త హీనత సమస్యని దూరం చేస్తుంది. దీనిని రెగ్యులర్‌గా తీసుకుంటే అలసట, బలహీనత, కళ్ళు తిరగడం, శ్వాస ఆడకపోవడం వంటి సమస్యలు తగ్గుతాయి.

**జీర్ణ వ్యవస్థకి..** ఈ తోటకూరని తీసుకుంటే జీర్ణక్రియ మెరుగవుతుంది. దీనిని తినడం వల్ల కడుపు నొప్పి, అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, గుండెల్లో మంట, విరోచనాలు, యాసిడ్ రిఫ్లక్స్ వంటి అనేక జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఇది జీర్ణ వ్యవస్థని బలంగా చేసి పోషకాలను అందిస్తుంది. దీంతో పాటు గ్యాస్ట్రిక్ సమస్యని కూడా దూరం చేస్తుంది.

**గుండె ఆరోగ్యం..** తోటకూర ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ గుండెని ఆరోగ్యంగా ఉంచి గుండె సంబంధిత సమస్యల్ని దూరం చేస్తాయి. రక్తపోటుని కంట్రోల్ చేస్తుంది. గుండె కండరాలని బలంగా చేసి రక్త కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. దీంతో గుండెపోటు, రక్తం గడ్డకట్టే ప్రమాదం తగ్గుతుంది.

# బేకింగ్ సోడాతో అందాన్ని పెంచుకోండిలా..




బేకింగ్ సోడా.. కేవలం వంటలకే కాదు. చర్మ, జుట్టు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు. అదెలానో తెలుసుకోండి.బేకింగ్ సోడా, సోడియం బై కార్బోనేట్.. దీనిని మనం ఇళ్ళలో ఎక్కువగా వాడతాం. వంటల్లో వాడే ఈ బేకింగ్ సోడాతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ఇందులో గుండెల్లో మంటని తగ్గించడం నుంచి పళ్ళు తెల్లబరిచే వరకూ చాలా లాభాలున్నాయి. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా మంచివి. అయితే, దీనిని జుట్టు, చర్మానికి కూడా వాడొచ్చు. దీని వల్ల ఏమేం లాభాలున్నాయో తెలుసుకోండి..

**సన్‌బర్న్..** ఎండాకాలంలో ఎండలు బాగా పెరగడం వల్ల సన్ బర్న్, సన్ స్పాట్స్ వంటి సమస్యలు ఉంటాయి. వీటి కారణంగా మంట, చికాకు నుండి ఉపశమనం కలిగిస్తుంది. వేడి కారణంగా వచ్చిన పొక్కులని ఇది దూరం చేస్తుంది.

చర్మ కాంతి కోసం..

బేకింగ్ సోడా తక్కువ ధరకే దొరుకుతుంది. దీనిని వాడడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. అంతే కాకుండా డెడ్ స్కిన్ సెల్స్ దూరమై %జూ౦% బ్యాలెన్స్ సరిగ్గా ఉంటుంది. దీని వల్ల స్కిన్ అందంగా మారుతుంది.

**జిడ్డు దూరం..** కొంతమంది జుట్టు జిడ్డుగా ఉండి కాస్తా దుర్వాసన కూడా ఉంటుంది. బేకింగ్ సోడా జుట్టులోని జిడ్డుతనాన్ని దూరం చేస్తుంది. వాసన రాకుండా చూస్తుంది. ఇది స్కాల్ప్‌లో %జూ౦% స్థాయిని మెంటెయిన్ చేసి స్కాల్ప్‌ని శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. కానీ, దీనిని అతిగా వాడితే జుట్టు, చర్మానికి మంచిది కాదు. వాడే ముందు మన చర్మానికి పడుతుందా లేదా.. ఏమైనా సమస్యలు వస్తాయో లేదా అనేది తెలుసుకుని వాడండి. దీని వల్ల చర్మ సమస్యలు దూరమవుతాయి.

**పాదాలకి..** చాలా మంది పాదాల కింది చర్మం గట్టిగా మారుతుంది. అలా కాకుండా డెడ్ స్కిన్ సమస్య దూరమవ్వాలంటే బేకింగ్ సోడా కలిపిన నీటిలో పాదాలను నానబెట్టి తర్వాత రుద్దితే దుమ్ము, మృత చర్మం దూరమవుతుంది.

**మిగతా బెనిఫిట్స్..** చర్మ వ్యాధి నిపుణుల ప్రకారం, బేకింగ్ సోడా సహజమైన స్క్రబ్‌గా పనిచేస్తుంది. ఇది మృత చర్మ కణాలను కూడా తొలగించి చర్మాన్ని కాంతివతంగా మారుతుస్తుంది. ఇది బ్యాక్టీరియాని దూరం చేస్తుంది. దీని వల్ల చర్మ చికాకు, వాపు, మొటిమలు, మచ్చల్ని దూరం చేస్తుంది. బేకింగ్ సోడాని వాడితే చర్మం పొడిబారుతుంది. వీటిని వాడే ముందు నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

# తాడేపల్లి ఎమ్మెల్యే బొల్లిశెట్టి'కి.. అభినందలు తెలిపిన నుగలాపు సురేష్



**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** విజయవాడ ఉప -ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యాలయంలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొల్లిశెట్టి శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా మాజీ మన్సిపల్ చైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు కుమారుడు వెంకట సురేష్‌బాబు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి కొరకు, వారి హక్కుల కొరకు నిరంతరం పోరాటం చేస్తానన్నారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బంది ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం టిడిపి నాయకులు కఠారి ఉమా మహేశ్వరరావు, ఎన్‌ఆర్‌ఐ కిలారు భానుప్రసాద్, మట్టా తిరుపతిరావు మట్టా గోపి, శీలం బ్రహ్మయ్య, శీలం వరబాబు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడిగా "వీర్ల"



**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడిగా వీర్ల వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. స్థానిక ఏలూరు రోడ్ లోని యాదవ సంఘ కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు గ్రామాలు, పట్టణంలోని వివిధ వార్డుల నుండి యాదవ సంఘీయులు పెద్ద ఎత్తున హాజరై నాయకులను ఎన్నుకున్నారు. గుడివాడ నియోజకవర్గ కార్యదర్శిగా మెరుగుమాల ప్రసాద్, పట్టణ యాదవ సంఘం అధ్యక్షులుగా కొలుసు కృష్ణారావు, కార్యదర్శిగా పుట్టి కృష్ణ, నందివాడ మండల సంఘ అధ్యక్షునిగా తోట సత్తిబాబు (తమిరిశ), గుడివాడ రూరల్ మండల అధ్యక్షునిగా గొరిపర్తి నాగేశ్వరరావు (బిళ్ళపాడు), గుడ్లవల్లేరు మండల అధ్యక్షునిగా కిలారపు వసంత్ (డోకిపర్రు) లు ఎన్నికయ్యారు. యాదవుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వీర్ల పేర్కొన్నారు. 2వ సారి తనకు అవకాశం అందించిన యాదవ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ ప్రముఖులు నెరుసు చింతయ్య, కొలుసు రాజా, లోయ శివాజీ, దారం నరసింహారావు, సీతయ్య యాదవ్, జోగా బాలకృష్ణ, లోయ శ్రీనివాస్, పెద్దిబోయిన వెంకటేశ్వరరావు, కొలుసు ముసిలి, నెరుసు నాంచారయ్య, గొరిపర్తి సీతమ్మ, మెరుగుమాల శివరామకృష్ణ, వీర్ల గోపాలరావు, జాజుల నాగరాజు, గంగుల శ్రీనివాస్, కుంపటి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# చౌటపల్లి, గుడివాడ మం. గ్రంధాలయంలో.. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం అండ్ ప్రతిజ్ఞ



**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** బుధవారం చౌటపల్లి శాఖ గ్రంథాలయంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చౌటపల్లి గ్రంథాలయ నిర్వాహకుడు జీ రత్న చంద్ర మాట్లాడుతూ "ప్రపంచవ్యాప్తంగా ది యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ (యూఎన్‌ఓడిసి) ఈ రోజున మత్తు పదార్థాల వల్ల ఏర్పడే సమస్యల పట్ల చైతన్యం కోసం అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 7, 1987న చేసిన తీర్మానం 42/112 ద్వారా ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీని అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది అని తెలిపారు. మన దేశంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ద్వారా మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావం వంటి వాటిని నివారించటానికి అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు చేత మాదక రహిత సమాజం కోసం కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏవిఎం చౌటపల్లి హెడ్ మాస్టర్ రాజ మరియు ఎన్‌ఎస్ పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

# 30న స్పందన ఆర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ సాంస్కృతిక కార్యక్రమాలు

**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** జూన్ 30వ తేది ఆదివారం సాయంత్రం 6-30 ని॥లకు స్థానిక స్పందన ఆర్ట్స్ కల్చరల్ అసోసియేషన్, గుడివాడ వారిచే 2024-25 సం. మొదటి కార్యక్రమంగా రాజేంద్రనగర్, 2వ లైన్, శ్రీ జి. వి. పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్ నందు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ జరుగుతుందని అధ్యక్షుడు, కార్యదర్శులు సి.ఏ గవిర్నేని బాబుశ్రీకర్, నరహరిశెట్టి ప్రసాద్ లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా మాస్టర్. వి.రోహిత్ సిద్దా, వైజాగ్ వారిచే వేణుగాన లహరి మొదటి ప్రదర్శన కాగా, రెండవ ప్రదర్శనగా కళానికేతన్, వీరన్నపాలెం వారిచే రాజు గారి గోచి నాటిక ను ప్రదర్శించనున్నట్లు వారు పేర్కొన్నారు. కావున ఈ కళాసేవలో పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని భాగస్వాములు కావలసినదిగా కోరారు.

# కొనకళ్ళ ట్రస్ట్ సభ్యులు మద్దుల కిరణ్ రక్తదానం



**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** కొనకళ్ళ సీతయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మద్దుల కిరణ్ రక్తదానం చేశారు. గుడ్లవల్లేరు కు చెందిన దుగ్గివరపు ఈశ్వరరాణి (38) రక్తహీనతకు గురికావడంతో ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. డాక్టర్లు ఆమెకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావాలనీ సూచించడంతో కుటుంబ సభ్యులు ఫ్యామిలీ బ్లడ్ డోనర్ మరియు కొనకళ్ళ ట్రస్ట్ ఛైర్మన్ కొనకళ్ళ సీతయ్యను సంప్రదించగా సీతయ్య సలహామేరకు ట్రస్ట్ సభ్యులు కిరణ్ ఈశ్వరరాణికి రక్తదానం చేశారు. సకాలంలో స్పందించి రక్తదానం చేసి ప్రాణాపాయం నుండి తప్పించిన కిరణ్‌ను కొనకళ్ళ సీతయ్య, మరియు పలువురు రక్తదాతలు అలాగే స్వచ్ఛంద సంస్థల నేతలు తదితరులు అభినందించారు.

# ఆస్కార్ అకాడమీ నుంచి రాజమౌళి దంపతులకు అరుదైన ఆహ్వానం!




రాజమౌళి, రమా రాజమౌళి, షబానా అజ్మీ, రితేష్ సిధ్వానీలకు ఆస్కార్ అకాడమీ సభ్యత్వ ఆహ్వానం ఆహ్వానం అందుకున్న భారతీ-య సెలబ్రిటీల్లో రవి వర్మన్, రిమా దాస్, ప్రేమ్ రక్షిత్ అమెరికా కాకుండా 56 దేశాలకు చెందిన ప్రముఖులకు ఆస్కార్ అకాడమీ ఆహ్వానం అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ఇటీవల 487 మంది కొత్త సభ్యులకు ఆహ్వానాలు అందజేసింది. ఇందులో భారతీయ ప్రముఖులైన ఎస్ఎస్ రాజమౌళి, ఆయన భార్య రమా రాజమౌళి, షబానా అజ్మీ, రితేష్ సిధ్వానీతో పాటు ఇతరులకు ఆస్కార్ అవార్డులు అందజేసే అకాడమీలో సభ్యత్వ ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానితుల్లో 71 మంది ఆస్కార్ నామినీలు, మరో 19 మంది ఆస్కార్ విజేతలు కూడా ఉన్నారు. కాగా, ఆస్కార్ అకాడమీ ఆహ్వానం అందుకున్న సెలబ్రిటీల్లో సినిమాటోగ్రాఫర్ రవి వర్మన్, ఫిల్మ్‌మేకర్ రిమా దాస్, నాటు నాటు సాంగ్ కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్ కూడా ఉన్నారు. అహ్వానం అందిన ప్రతి ఒక్కరూ ఆ కమిటీలో చేరితే అప్పుడు మొత్తం సభ్యుల సంఖ్య 10, 910కి చేరుతుంది. ఇందులో సుమారు 9 వేల మంది ఆస్కార్ వేడుకల సమయంలో ఓటు వేయడానికి అర్హులు. ఇక అకాడమీ పత్రికా ప్రకటన ప్రకారం.. 2024 ఆహ్వాన జాబితాలో 44 శాతం మహిళలు, 41 శాతం ఎథ్నిక్ కమ్యూనిటీలు ఉన్నట్లు ఉన్నారు. యూఎస్ కాకుండా 56 దేశాలకు చెందిన ప్రముఖులు ఆహ్వానం అందుకున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా అకాడమీ సీఈఓ బిల్ క్రామిర్, అధ్యక్షుడు జానెత్ యాంగ్ హర్షం వ్యక్తం చేశారు. "ఈ సంవత్సరం అకాడమీకి కొత్త సభ్యులను స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ప్రపంచదేశాలకు చెందిన అసాధారణ ప్రతిభావంతులైన కళాకారులు, నిపుణులు మా చిత్రనిర్మాణ రంగంపై గణనీయమైన ప్రభావాన్ని చూపారు. అలాంటి వారిని ఆహ్వానించడం ఆనందంగా ఉంది" అని వారు పేర్కొన్నారు. ఇక బహుళ శాఖలలో ఆహ్వానం అందిన వ్యక్తులు సభ్యత్వం కోసం ఏదో ఒక శాఖను ఎన్నుకోవాల్సి ఉంటుంది.

# చిరంజీవి, అల్లు అర్జున్‌ను వెనక్కు నెట్టిన యంగ్ టైగర్!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమా చేస్తున్నారు. ఇది రెండు భాగాలుగా రాబోతోంది. మొదటి భాగాన్ని సెప్టెంబరు 27వ తేదీన విడుదల చేస్తున్నారు. జాన్వీకపూ ర్ కథానాయికగా నటిస్తుండగా, అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తున్నారు. మిక్కిలినేని సుధాకర్, నందమూరి కల్యాణ్ రామ్ నిర్మాతలు. ఈ ఏడాది ఏప్రిల్ 5న విడుదల కావాల్సిన ఈ సినిమా దసరా సందర్భంగా అక్టోబరు 10కి వాయిదా పడింది. అక్కడి నుంచి రెండు వారాలు ముందుకు జరిగి సెప్టెంబరు 27న విడుదల కాబోతోంది. దేశవ్యాప్తంగా గుర్తింపు తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా రాణించారు రంభ. తనకంటూ ప్రత్యేకంగా అభిమాన గణాన్ని తయారుచేసుకున్నారు. విభిన్నమైన పాత్రలను పోషించి అందరిచేత శభాష్ అనిపించారు. పది సంవత్సరాలకు పైగా కథానాయికగా రాణించిన రంభ తెలుగులో 40 సినిమాలు చేశారు. తమిళంలో 35, కన్నడంలో 9, మళయాళంలో , హిందీలే 17 సినిమాలు చేసి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. వారిద్దరినీ వెనక్కి నెట్టి.. తన కెరీర్‌లో రంభ 117 సినిమాలు చేయగా.. ఇందులో కొన్ని ఐటమ్ సాంగ్స్ చేసినవి కూడా ఉన్నాయి. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రంభకు ఓ ప్రశ్న ఎదురైంది. డ్యాన్స్ బాగా చేసే హీరోల్లో మీకు ఇష్టమైన హీరో ఎవరు అని అడిగారు. అందుకు రంభ జూనియర్ ఎన్టీఆర్ అంటే బాగా ఇష్టమని చెప్పింది. అతన్ని చూస్తే ముచ్చటేస్తుందని, పిచ్చెక్కిపోతుందని వ్యాఖ్యానించడమేకాదు.. తారక్ నృత్యంపై ప్రశంసలు కురిపించింది. వ్యక్తిగతంగా తనకు చిరంజీవి అంటే చాలా ఇష్టమని, కానీ నృత్యం విషయానికొస్తే మాత్రం జూనియర్ ఎన్టీఆర్ కే తన ఓటు అని చెప్పారు. చిరంజీవి, అల్లు అర్జున్ లాంటివారిని వెనక్కి నెట్టి తారక్ రంభ గుండెల్లో స్థానం సంపాదించుకున్నాడని, అదే తమ హీరో ప్రత్యేకత అని తారక్ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు.

# జానీ మాస్టర్‌పై పవన్ కల్యాణ్‌కు ఫిర్యాదు..?



ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై కేసు నమోదైనట్లు సమాచారం అందుతోంది. జానీ మాస్టర్ ప్రస్తుతం తెలుగు ఫిలిం అండ్ టీవీ డాన్సర్ అండ్ డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్‌కి అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. అయితే ఈ డ్యాన్స్‌కు సంబంధించిన గ్రూపులో సతీష్ అనే డాన్సర్ మెంబర్‌గా ఉన్నాడు.ఇప్పుడు అతనే జానీ మాస్టర్ మీద పోలీసులకి ఫిర్యాదు చేశాడని తెలుస్తోంది. జానీ మాస్టర్ నాలుగు నెలల నుంచి తనని షూటింగ్స్‌కి పిలవడం లేదని, తనకి వర్క్ ఇచ్చిన కో ఆర్డినేటర్స్‌ని సైతం బెదిరిస్తున్నాడని కంప్లైంట్‌లో పేర్కొన్నాడు.ఆయన ఆలా చేయడం వల్ల ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. దీంతో జానీ మాస్టర్‌పై హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి పరిధి రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యిందని తెలుస్తోంది.దీనిపై సతీష్ మాట్లాడుతూ...మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ కోసం రూ. 5 కోట్లతో ఓ స్థానం కొనుగోలు చేశామని..అనుకోకుండా ఆ స్థలం వివాదంలో పడిందని సతీష్ చెప్పుకొచ్చారు. జానీ మాస్టర్ సినీ, రాజకీయ పెద్దలతో మాట్లాడి దానికి పరిష్కారం చేస్తారని, అలాగే అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ ఇప్పిస్తారని ఆయన్ను ఎన్నుకొన్నారని సతీష్ తెలిపారు. కానీ ఆయన ఏ విధంగానూ ఉపయోగపడింది లేదని సతీష్ తెలిపారు. దీనిపై సతీష్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేశారని తెలుస్తోంది. తాజాగా ఈ వివాదంపై జానీ మాస్టర్ స్పందించారు. నేను బాధ్యతలు తీసుకున్న వెంటనే ఎన్నికలో కోడ్ వచ్చిందని..అప్పుడే రంజాన్ స్టార్ట్ అయ్యింది. ఆ సమయంలో నేను ఎలాంటి పాటలు వినను..పాటలు కంపోజ్ కూడా చేయను. నెల రోజు ఉపవాసం చేస్తానని జానీ మాస్టర్ పేర్కొన్నారు. హెల్త్ ఇన్సూరెన్ గురిని రామ్ చరణ్, ఉపాసనలతో మాట్లాడాను. యూనియన్ అభివృద్ధి కోసం చర్యలు చేపట్టామని జానీ మాస్టర్ తెలిపారు. మా అసోసియేషన్‌లోకి ఆర్థికంగా ఎవరికి ఇబ్బంది వచ్చినా.. డబ్బులు ఇచ్చి అదుకున్నానని.ఒకరి పొట్టకొట్టడం నాకు తెలియదని జానీ మాస్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడైనా పవన్ కల్యాణ్‌కు చెడ్డపేరు రాకూడదనే బయటకు వచ్చి వివరణ ఇస్తున్నానని ఆయన తెలిపారు.

# ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే కాగిత జన్మదినోత్సవ వేడుకలు



**పెడన,జూన్ 26 (వార్తాప్రభ) :** స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. నాలుగు మండలాలు పెడన పట్టణం నుంచి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు అభిమానులు కాకతకు శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుంచే బంటుమిల్లి మండలంలోని నాగేశ్వరరావు పేట జనంతో కిక్కిరిసి పోయింది. కాగిత స్వగృహం వద్ద ఉన్నలాది వాహనాలు బారులు తీరాయి. ఈ సందర్భంగా అభిమానులు భారీ కేక్ కట్ చేశారు. అలాగే పలువురు నాయకులు గజమాలల తో కాగితను సత్కరించారు. వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు కూడా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలా ఉండగా గతంలో ఎప్పుడూ చూడని మొహాలు కూడా కాగిత ఇంటి వద్ద ప్రత్యక్షం కావడం విశేషం.

# నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి : సి.పి.ఎం పార్టీ డిమాండ్



**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలనీ సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక సుందరయ్య భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో సిపిఎం పార్టీ కార్యదర్శి ఆర్.సి.పి రెడ్డి మాట్లాడుతూ రోజు రోజుకు నిత్యవసర ధరలతో పాటు కూరగాయల ధరలు కూడా పెరగడం వల్ల సామాన్య మధ్య తరగతి ప్రజలు కొనలేక అనే ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా మధ్య తరగతి కుటుంబం కి నెలకి కనీస 20 రోజులు కూడా పని ఉండడం లేదన్నారు. ఈ క్రమంలో పెరుగుతున్న నిత్యవసర ధరలు ప్రజల మీద అధిక ధరలు భారం పడుతుందన్నారు. నిత్యవసర సరుకులు ధరలు పెంచడంతో కూరగాయలు కొనలేని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారని.. రాష్ట్ర ప్రభుత్వం అధిక ధరలను నియంత్రించాలనీ అలాగే ప్రజల అవసరాలను ప్రభుత్వాలు గుర్తించి ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పి రజిని ఎస్ సమరం ఏ విజయ్ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి -సి.ఐ. ఏసుబాబు



**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** విద్యార్థులు జీవితంలో ఎదిగేందుకు పాఠశాల దశ కీలకమైందని, ఈ క్రమంలో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని రూరల్ సి.ఐ. ఏసుబాబు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ సి.ఐ.లు కె.రామ్మోహనరావు, కరుణప్రియ లు పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గుడివాడ సబ్ డివిజన్ పోలీస్ శాఖ, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ మార్కెట్ సెంటర్, నెహ్రూ చౌక్ మీదుగా గుడివాడ ప్రధాన రహదారి మీదుగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్.పి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ.. వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి క్షణికావేశంలో యువత నేరాలకు పాల్పడడం జరుగుతోందన్నారు. మాదకద్రవ్యాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 1టౌన్ మరియు 2టౌన్ పోలీస్ సిబ్బందితో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నీరు చెట్టు పథకం రావాలిసిన పాత నిధులను మంజూరు చేయవల్సిందిగా కోరుతూ! ఇరిగేషన్ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు గారికి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం. ఈ కార్యక్రమం లో మాజీ రాష్ట్ర నీటి సమైక్య అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ మరియు మాజీ తూర్పు కృష్ణా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) తదితరులు పాల్గొన్నారు.
-గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :



పామర్రు నియోజవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజను తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యం కలసి అభినందలు తెలుపుతున్న దృశ్యం.. ఈ సందర్బంగా చల్లగుళ్ళ కుమార్‌రాజాకు విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలను అందజేశారు.
-గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188